
# భగవద్గీత




అనువాదం

**యస్. మోహన్‌కృష్ణ**

**శ్రీకృష్ణ గోవింద హరే మురారి**
**హే నాథ నారాయణ వాసుదేవ**

అనువాదం : **యస్. మోహనకృష్ణ**

ప్రథమ ముద్రణ : 2016
ద్వితీయ ముద్రణ : 2017
తృతీయ ముద్రణ : 2017
చతుర్థ ముద్రణ : 2018
పంచమ ముద్రణ : 2024

ప్రతులకు:

**సుదర్శనచక్ర**

26-1-703, భక్తవత్సలనగర్

నెల్లూరు - 524004.

ఫోన్ : 99856 19045

వెల: **అమూల్యము**

ముద్రణ

**కృష్ణమూర్తి గ్రాఫిక్స్**

నెల్లూరు.

ఫోన్ : 7993867659

# ముందుమాట

అందరికీ గీత యొక్క జ్ఞానాన్ని అందంచటమే ఈ భగవద్గీత యొక్క ముఖ్య ఉద్దేశ్యము.

గీతని వివరిస్తూ ఎన్నో గ్రంథాలు, సంస్కృత శ్లోకాలు, వివరణలతో అందుబాటులో ఉన్నాయి. ఈ ప్రపంచంలో మానవుడు దృఢ చిత్తుడుగా అవటానికి, బలహీనుడు లేదా దుఃఖితుడు అయినవాడు ధైర్యవంతుడుగా మారటానికి పరమాత్మ అయిన తనను చేరుకోవటానికి ఎన్నో మార్గాలను శ్రీకృష్ణుడు మార్గాలను రూపొందించాడు.

అందులో మొదటి మార్గం కర్మయోగం. ఈ మార్గంలో కర్మ యోగి ఏఫలితాన్ని ఆశించకుండా కర్మలు చేస్తూ ఉన్నతమైన లక్ష్యాన్ని చేరుకోవాలని ధర్మస్థాపనకై యుద్ధరంగంలో కృష్ణ భగవానుడు ఆలోచిస్తున్నట్లు అర్జునివలె శ్రమిస్తూ ఉంటారు.

ఇక రెండవ మార్గం జ్ఞాన యోగం. ఈ మార్గంలో జ్ఞాన యోగి ఎల్లప్పుడూ ఆద్యాత్మిక గ్రంథాల పఠనలో మునిగి వాటిని అర్థంచేసుకొని, అనుసరించి ప్రపంచంతో మరియు తన దేహంలో ఉన్న అనుభంధాన్ని తెంచుకొని అత్యున్నతమైన స్థాయికి చేరుతాడు.

మూడవ మార్గం ధ్యాన యోగం. ఈ మార్గంలో ద్యానయోగి ఎల్లప్పుడూ ధ్యాన చిత్తుడై అంతరంగంలో ఉన్న జ్యోతి పై దృష్టి నిలిపి శాశ్వతమైన ధామాన్ని (నివాసాన్ని) చేరుకుంటాడు.

నాల్గవ నూర్గం భక్తి యోగం. ఈ మార్గంలో భక్తియోగి ఎల్లప్పుడూ సర్వవ్యాపి యైన శ్రీకృష్ణుని వివిధ నామాలతో ఓం నమో నారాయణాయ, ఓం నమో భగవతే వాసుదేవాయ, హరేకృష్ణ హరేరామ అంటూ జపిస్తూ, శ్రీక్రిష్ణుని బాల్య క్రీడలను (చేష్టలను) కీర్తిస్తూ జీవితాన్ని గడిపి ఆ పరమాత్మను చేరుకుంటారు.

మనచేతుల్లో లేని కొన్ని విషయాలను అర్థం చేసుకోవటం చాలా క్లిష్టతరంగా ఆశ్చర్యంగా వుంటుంది. ఎలా ఈ సృష్టి ఏర్పడింది? ఇది ఎలా సమతుల్యంగా వుంది? జీవం ఎలా ఏర్పడింది? ఎలా కనుమరుగైపోతుంది? ఎలా ఆకలి, దప్పిక అనే స్పృహ కలుగుతుంది? ఇటువంటివి.

మన చేతల్లో వున్న విషయాలను మనం సఫలీకృతం చేసుకోగలం వాటిని గుర్తించి వాటిని ఇంకా యోగ్య వంతంగా రూపొందించుకోగలం. మనకి అర్ధం కాని విషయాలను ఒక విద్యార్థి వలె విషయ పరిజ్ఞాణం ఉన్న వారి దగ్గర తెలుసుకొని ఒక క్రమ బద్దమైన పరిణితి సాధించగలం.

భగవద్గీత లోని (5వ అధ్యాయంలోని) కొన్ని శ్లోకాలు నన్ను ఆకట్టుకొని నా మనసులో చెరగని ముద్ర వేశాయి. “సమస్త లోకములకు అధిపతిని, సమస్త ప్రాణులకు స్నేహితుడను, ఇలా నన్ను తెలిసికొన్నవారికి పరమశాంతి లభించును”. ఇది తెలిసిన వాడు శాంతితో, నిర్భయంతో, మనో నిగ్రహంతో, జ్ఞానంతో, ప్రేమ, క్షమ, దయ అనే దైవిక గుణాలు కలిగి ఉన్నత స్థితికి చేరతాడు.

# విషయసూచిక


| క్రమ సంఖ్య | విషయం | పుట సంఖ్య |
|---|---|---|
| 1. | అర్జున విషాదం | 7 |
| 2. | ఆత్మ యోగం | 11 |
| 3. | కర్మ యోగం | 17 |
| 4. | జ్ఞాన యోగం | 21 |
| 5. | కర్మ జ్ఞాన మార్గాలు | 25 |
| 6. | ధ్యాన యోగం | 28 |
| 7. | విజ్ఞానం | 32 |
| 8. | అక్షర పరబ్రహ్మం | 35 |
| 9. | రాజ విద్య – రాజ రహస్య | 37 |
| 10. | ప్రకృతిలో ప్రధానమైనవి | 40 |
| 11. | విశ్వ రూప దర్శనం | 43 |
| 12. | భక్తి యోగం | 48 |
| 13. | క్షేత్రం – క్షేత్రజ్ఞుడు విభాగము | 50 |
| 14. | గుణాలు మూడు విభాగాలు | 53 |
| 15. | ఉత్తమ ప్రాప్తి | 55 |
| 16. | దైవ సంపద – అసుర సంపదలు విభాగం | 57 |
| 17. | శ్రద్ధలు మూడు విభాగాలు | 60 |
| 18. | సన్యాసము – మోక్షము | 62 |



# 1. అర్జున విషాదం

**ధృతరాష్ట్రుడు :**

1. ధర్మక్షేత్రమైన కురుక్షేత్రంలో యుద్ధసన్నద్ధులైన నా వాళ్ళు, పాండుపుత్రులు ఏమి చేస్తున్నారు సంజయా ?

**సంజయుడు :**

2. పాండవసైన్యమును చూసి రాజకుమారుడు అయిన దుర్యోధనుడు తన గురువు దగ్గరకు వెళ్ళి ఇలా అనెను.
3. ఓ ఆచార్య మీ శిష్యుడు అయిన ద్రుపదపుత్రుడు నిర్మించిన గొప్ప పాండవ సైన్యమును చూడండి.
4. అక్కడ భీముడు అర్జునునితో సమానమైన వీరులు యుయుధనుడు, విరాటుడు, ద్రుపదుడు
5. ధృష్టకేతువు, చెకితన, బలశాలి కాశిరాజు, పురుజిత్, కుంతిభోజుడు, సైద్యుడు వారి సైన్యము.
6. పరాక్రమవంతుడైన యుధామన్యుడు, వీరుడైన ఉత్తమోజుడు, సుభద్రపుత్రుడు, ద్రౌపది పుత్రులు అందరు వాళ్ళ గొప్ప రథాలతో ఉన్నారు.
7. బ్రాహ్మణులలో ఉత్తముడు అయిన ద్రోణాచార్య మన సైన్యములో ప్రధాన వీరులను మీకు తెలుపుతున్నాను.
8. మీరు, భీష్మ, కర్ణ, క్రిపుడు, సమాన వీరులయిన అశ్వత్థామ, వికర్ణుడు, సోమదత్తుని కుమారుడు.
9. ఇంకా చాలా మంది వీరులు నా కొరకు ప్రాణాలను ఇచ్చే దానికి సిద్ధగా ఉన్నారు. వివిధ శస్త్ర విద్యలలో ప్రావిణ్యులు అయిన వారు కూడా ఉన్నారు.
10. అపరిమితంగా ఉన్న మన సైన్యమును భీష్మాచార్యులు రక్షిస్తారు. పరిమితంగా ఉన్న పాండవుల సైన్యమును భీముడు రక్షిస్తాడు.
11. కనుక మీరందరు మీమీ స్థానాలలో నిలిచి, శంఖాలని మ్రోగించండి.
12. తన వాళ్ళను సంతోషింప చేసే దానికి కౌరవ వృద్ధుడు భీష్మ పితామహుడు. సింహగర్జనల శంఖమును మ్రోగించెను.

13. ఆ తరువాత శంఖములు, భేరులు, మృదంగములు ఒక్కసారిగా మ్రోగేను ఆ శబ్దము భీకరంగా ఉన్నది.

14. తరువాత తమ రథాలపై ఉన్న మాధవుడు, అర్జునుడు, పాండుపుత్రులు తమ దివ్యశంఖములను మ్రోగించారు.

15. కృష్ణుడు పాంచజన్య, అర్జునుడు దేవదత్త, ప్రౌడం అనే మహాశంఖమును వీరభయంకరుడు అయిన భీముడు మ్రోగించారు.

16. అనంత విజయంని, రాజు అయిన కుంతీపుత్రుడు యుధిష్ఠిరుడు నకులసహదేవులు సుఘోషమణిపుష్పకమును మ్రోగించెను.

17. పవిత్ర విల్లు గల కాశీరాజు, వీరుడైన శిఖండి, ధృష్టద్యుమ్నుడు, విరాటరాజు, పరాజయములేని సాత్వకి

18. ద్రుపదమహరాజు, ద్రౌపది పుత్రులు, సుభద్రపుత్రుడు అభిమన్యుడు తమ శంఖాలను మ్రోగించెను.

19. ఆ శబ్ధానికి ధృతరాష్ట్రుని సైన్య హృదయాలు దద్దరిల్లెను. భూమి ఆకాశాలు కంపించెను.

20. ఓ ధృతరాష్ట్ర మహారాజా! యుద్ధానికి సిద్ధంగా ఉన్న సైన్యాని చూసి అర్జునుడు, కృష్ణుడి దగ్గరకు వెళ్ళి ఇలా అన్నాడు.

**అర్జునుడు :**

21. ఓ కృష్ణా నా రథమును రెండు సైన్యముల మధ్య నిలపండి.

22. నాతో ఎవరు ఎవరు యుద్ధం చేయాలని కోరిక ఉన్నదో చూడాలి అని అనుకుంటున్నాను.

23. దుర్బుద్ధి కలిగిన ధృతరాష్ట్ర రాజును ఆనందింప చేసే దానికి ఎవరు వచ్చారో చూడాలని అనుకుంటున్నాను.

**సంజయుడు :**

24. అర్జునుని కోరిక మేరకు కృష్ణుడు ఆ దివ్యరథాన్ని నిలిపెను.

25. భీష్మ, ద్రోణ ఆ వైపుగా ఉన్న మహారాజులందరి ఎదురుగా నిలిపి అర్జునితో కృష్ణుడు పార్ధ ఈ కౌరవ వీరులను బాగా చూడుము అనెను.

26-27 అర్జునుడు ఇద్దరి సైన్యము మధ్య నిలబడి ఉన్న పెదతండ్రులను, పినతండ్రులను, తాతముత్తాతలను, గురువులను, మేనమామలను, సోదరులను, పుత్రులను, మిత్రులను, హితులను, మామలను చూసి యుద్ధము చేయడానికి వచ్చిన వారి బంధువులను చూసి అర్జునుడు దుఃఖించుచు ఇలా అనెను.

**అర్జునుడు :**

28. ఓ కృష్ణా యుద్ధము చేయడానికి వచ్చిన నా బంధుమిత్రులను చూచి నా శరీరము వణుకుతున్నది. నోరు ఎండిపోవుచున్నది.

29-30 గగుర్పాటుగా ఉన్నది. గాండీవము చేతి నుంచి జారిపోతున్నది నేను నిలబడలేకపోతున్నాను కళ్ళు తిరుగుతున్నవి.

31. ఇది అపశకునముగా ఉంది నా వాళ్ళని నేను చంపడం వల్ల ఏమి మంచి పొందుతున్నానో నాకు అర్ధంకావడం లేదు - కృష్ణా

32. నాకు విజయము గాని, రాజ్యము గాని, సుఖములు గాని ఏమి కోరుకోవటం లేదు ఈ రాజ్యముల, ఈ సుఖముల వలన ఏమి ప్రయోజనము ?

33. మనము ఎవరి కోసం ఈ రాజ్యమును, భోగములను, సుఖములను కోరుకుంటున్నామో వారే ధనప్రాణాలు వదిలి యుద్ధమునకు వచ్చారు.

34. గురువులు, తండ్రులు, తాతలు, కొడుకులు, మనుమలు, మేనమామలు, బావమరుదులు అందరు ఇక్కడే ఉన్నారు..

35. ఓ మధుసూదనా వారు చంపినా పరవాలేదు నాకు మూడు లోకాలు ఇచ్చినా నేను వారిని చంపలేను.

36. ఓ కృష్ణా ఏమి సాధిస్తాము ధృతరాష్ట్ర కుమారులని చంపడం వల్ల మనకి పాపమే వచ్చేది దుర్మార్గులైన వారిని చంపితే.

37. కనుక కృష్ణా మన బంధువులైన ధృతరాష్ట్ర కుమారులను మనం ఎలా చంపగలం.

38. బంధుమిత్రులను చంపడం దురాశ కారణంగా అని కౌరవులు చూడలేకున్నారు కాని మనం చూస్తున్నాం.

39. జనార్ధనా! కనుక మనం తిరిగి వెళ్ళిపోదాం. యుద్ధం వలన వంశాలు నశించిపోవును.

40. మనం వారిని చంపితే మనం ధర్మాన్ని నాశనం చేసిన వాళ్ళం అవుతాం, ధర్మం లేకుంటే అంతా పాపమై ఉండును.

41. అధర్మముగా ఉంటే స్త్రీలు చెడిపోవును, స్త్రీలు చెడిపోవడం వల్ల వాళ్ల కుటుంబం చెడిపోవును.

42. అది ఆ కుటుంబానికి నరకము, కుటుంబం వల్ల సమాజం చెడిపోవును. అందరికి నరకం ఎవరు అయితే కుటుంబాన్ని, సమాజ నాశనానికి కారణం అవుతాడో వారు నరకానికి వెళ్ళతాడు.

43. కుటుంబాలు, సమాజాలు నాశనం అవుతున్నాయి వారి దురాశ వల్ల

44. ఓ జనార్ధనా! న్యాయాన్ని నాశనం చేసిన వారికి నరకం తప్పదు అని అన్నారు.

45. రాజ్యసుఖం కోసం బంధుమిత్రులను చంపడం అన్నింటికంటే పెద్ద పాపం.

46. దానికంటే ఆయుధం లేకుండా ఆ ధృతరాష్ట్ర కుమారుల చేత చనిపోవడం క్షేమము.

**సంజయుడు :**

47. అర్జునుడు ఈ విధంగా బాధగా మాట్లాడి తన గాంధీవాన్ని, బాణాలను వదిలేసి కూర్చున్నాడు.

# ౨. ఆత్మ యోగం

**సంజయుడు :**

1. ఈ విధంగా బాధపడుతూ కన్నీళ్ళతో ఉన్న అర్జునుని చూసి కృష్ణుడు ఇలా అనెను.

**భగవంతుడు :**

2. ఈ సమయంలో ఇలాంటి సందేహం, బాధ నీకు సరికాదు నీ దారిలో నుంచి ఎలా పక్కకి వచ్చావు.
3. గుండె ధైర్యంతో సందేహలను బాధలను ఈ శత్రువులను నాశనం చేయి.

**అర్జునుడు :**

4. ఓ మధుసూధనా ! గురువులైన భీష్మ, ద్రోణాచార్యులను నేను ఎలా ఎదిరించగలను.
5. గురువులు అయిన వారిని చంపడంకంటే బిచ్చమెత్తుకొని జీవించటం మేలు చంపినచో నేను అనుభవించే రాజ్య సంపదలు, భోగములు రక్తముగా మారును.
6. యుద్ధము చేయుట మంచిదా? చేయకుండా ఉండటం మంచిదా?
ఏమి అర్థంకావడం లేదు కాని నా కుటుంబ సభ్యులు అయిన ధృతరాష్ట్ర కుమారులు యుద్ధం చేయడానికి సిద్ధముగా ఉన్నారు.
7. నేను చాలా సమస్యలో ఉన్నాను. నాకు ఏమి అర్థంకావడం లేదు. నాకు ఏది మంచిదో?, ఏది చెడ్డదో? నేను మీ శిష్యుడను మీ శరణు కోరుతున్నాను.
8. ఈ బాధ నుండి ఎలా బయటపడాలి నా శక్తి సంపదలు శూన్యముగా ఉన్నవి.

**సంజయుడు :**

9. ఈ విధంగా అర్జునుడు, కృష్ణపరమాత్మతో అనెను.
ఓ కృష్ణ నేను యుద్ధం చేయను అని మౌనంగా ఉండెను.
10. రెండు సైన్యాల మధ్య బాధపడుతున్న అర్జునుని చూసి
కృష్ణ పరమాత్మ చిరునవ్వుతో ఇలా అనెను.

**భగవంతుడు :**

11. నీ బాధకి అర్ధం లేదు. జ్ఞానులు ప్రాణాలు ఉన్నవారి గురించి గాని, ప్రాణాలు లేని వారి గురించి బాధపడరు.

12. నీవు, నేను ఇక్కడ ఉన్న రాజులు అన్ని కాలములలో ఉన్నాము. ఆత్మ శాశ్వతము అన్ని కాలములలో ఉండును. శరీరం నశించినా ఆత్మ నశించేది కాదు.

13. ఒక మనిషికి బాల్యం, యవ్వనము, ముసలితనం ఉన్నట్టే మరణించిన మనిషికి ఇంకో శరీరం పొందుట కూడా అట్లే ఈ విషయానికి బాధపడకు.

14. ఇంద్రియాల వల్ల మనిషికి వేడి, చలి, సుఖం, దుఃఖం కలుగుచున్నవి. అవి మనిషి ఉత్పత్తికి వినాశనానికి కారణం కనుక వాటిని పట్టించుకోకు.

15. ఎవరు అయతే వాటిని పట్టించుకోరో సుఖం, దుఃఖంని ఒకేలాగా చూస్తారో అతను మోక్షమునకు అర్హుడు దీనిని గమనించు.

16. శాశ్వతం కానిది నిజం కాదు. ఆత్మ ఒక్కటే నిజం. ఎవరు అయితే ఇది తెలుసుకుంటారో వారు ఇంక ఏమి తెలుసు కోనవసరంలేదు.

17. శాశ్వతమైన దాన్ని ఎవరు నాశనం చేయలేరు, నాశనం లేని పరమాత్మ ఈ విశ్వం అంతటా వ్యాపించి ఉన్నాడు అని తెలుసుకో.

18. ఓ అర్జునా శరీరం నశించేది కాని శరీరంలో ఉండేది నాశనము లేనిది కనుక యుద్ధం చేయుము.

19. ఆత్మ ఒకరిని చంపిస్తుందని అనుకునేవాడు, అది చంపబడింది అనుకునేవాడు. ఇద్దరు. అజ్ఞానులే, అది చంపదు, చంపబడదు.

20. **न जायते म्रियते वा कदाचि न्नायं भूत्वा भविता वा न भूयः।**
**अजो नित्यः शाश्वतोऽयं पुराणो न हन्यते हन्यमाने शरीरे।। 2.20**
**న జాయతే మ్రియతే వా కదాచిత్ నాయం భూత్వా భవితా వా న భూయః**
**అజో నిత్యః శాశ్వతోయం పురాణో న హన్యతే హన్యమానే శరీరే ॥ 2.20**
నీకు పుట్టుకలేదు, చావు లేదు, మార్చేవాడివి కాదు మార్చబడే వాడివి కాదు. శరీరము నాశనం అయిన ఆత్మ నాశనం కాదు.

21. ఓ పార్థా ఆత్మకు చావు పుట్టుకలు లేని జనన మరణాలు లేని దాన్ని ఎవరిని చంపించును? ఎలా చంపును?

22. మానవుడు చిరిగిన బట్టలు వదిలి కొత్త బట్టలు ఎలా ధరిస్తాడో అలా ఆత్మ పాత శరీరంని వదిలి కొత్త శరీరముని ధరించుచున్నది.

23. ఆత్మను శస్త్రము చేదింపలేదు, అగ్ని దహింపలేదు, నీరు తడుపలేదు, వాయువు ఆర్పలేదు.

24. ఆత్మని ఛేదింపలేము, దహించలేము, తడుపలేము. ఎప్పటికీ ఉండేది. అంతటా వ్యాపించి ఉన్నది చెలించనిది.

25. నువ్వు ఇంద్రియాలకు మనస్సుకు అందని వాడవు, మార్చబడేవాడవు కాదు నీ గురించి ఇలా తెలుసుకో,

26. ఒకవేళ నీవు పుట్టి చనిపోతావు అని అనుకుంటే దీనికి కూడా నీవు బాధపడకు.

27. పుట్టిన ప్రతి ప్రాణి మరణించక తప్పదు. మరణించిన వారికి పునర్జన్మ తప్పదు ఈ విషయానికి నీవు శోకింపకు.

28. ప్రతి ప్రాణి పుట్టక ముందు ఇంద్రియాలు లేవు పుట్టిన తరువాత ఇంద్రియాలు ఉన్నవి మరణించిన తరువాత మళ్ళీ ఇంద్రియాలు లేవు, వీటి కోసం పరితపించడం వల్ల ప్రయోజనం లేదు.

29. కొంత మంది దీనిని చూచును, కొంత మంది వర్ణించును, కొంత మంది వినును, వీరిలో ఏ ఒక్కరు పూర్తిగా తెలుసుకోలేదు.

30. ప్రతి దేహంలోను నీవే ఉన్నది దాన్ని చంపలేము ఏ ప్రాణి గురించి నీవు శోకింపవద్దు.

31 క్షత్రియులకు యుద్ధంలో చెడును ఎదిరించడంకంటే గొప్పది ఏది లేదు. కనుక నీ ధర్మం నీవు నిర్వర్తించు.

32. యుద్ధాలు క్షత్రియులకు స్వర్గమునకు తెరిచిన ద్వారములు వంటివి.

33. ఒకవేళ నీవు యుద్ధమునను వదిలేసిన నీ ధర్మమును నీవు అతిక్రమించిన నీ నీకు అపకీర్తి, పాపం.

34. నీ అపకీర్తి గురించి అందరు పలుపలు విధాలుగా అనుకుంటారు. గౌరవం ఉన్న మనిషికి అపకీర్తి కన్నా మరణము మేలు.

35. ఈ యుద్ధంలో ఉన్న వీరులు నువ్వు భయం వల్ల పారిపోయావు అని అనుకుంటారు. నీ గౌరవాన్ని కోల్పోతావు.

36. శత్రువులు నీ సామర్థ్యాన్ని నిందిస్తారు. అనరాని మాటలు అంటారు. అంతకంటే బాధ ఏమి ఉంటుంది?.

37. అర్జునా యుద్ధంలో మరణిస్తే స్వర్గము, జయిస్తే రాజ్యము వచ్చును కనుక యుద్ధానికి లెమ్ము.

38. జయము, అపజయము, కీర్తి, అపకీర్తి, లాభం, నష్టం సమానం అని తలంచు, అప్పుడు నీకు ఎలాంటి పాపం ఉండదు.

39. పార్థా! ఇప్పటి దాక జ్ఞానమును గురించి చెప్పెను. ఇప్పుడు కర్మ గురించి కూడా వినుము దానిని అనుసరిస్తే కర్మ బంధాలు నుండి విముక్తుడివి అవుతావు.

40. ఈ దారిలోని ప్రయత్నం ఎప్పుడు వృధా కాదు. ఈ దారిలో అపజయం అనే మాట అనేది లేదు. కొద్దిగా ప్రయత్నించినను మహాభయం నుండి కాపాడుతుంది.

41. ఈ దారిలో వారు నన్ను ఒక్కటే చూడగలరు. ఈ దారిలో లేని వారు వారి కోరికలు అనే కొమ్మలు గల చెట్టులాగా ఉండును. వాటికి అంతులేదు.

42. అర్జునా, వేదాలు చదివిన వారు, దాంట్లో ఉన్న మాటలు చెప్పి దానికంటే గొప్పది ఏది లేదు అని అంటారు.

43. నిజానికి ఆ మాటలు వారి స్వలాభము, ఆశలను తీర్చుకొనుట కొరకు కర్మ ఫలమును కోరువారికి పునఃజన్మ వున్నది.

44. ఎవరి జ్ఞానము ఆశలు చేత తొలగింపబడినదో వాడు మోక్షమునకు అనర్హుడు. నన్ను అందుకోలేక ఉన్నారు.

45. వేదాలు మూడు గుణాలు గురించి చెప్పును. కాని నీవు మూడు గుణాలకీ అతీతంగా ఉన్నావు. నీ యోగక్షేమాలు కొరకు ఆరాట పడవద్దు. అవి నిన్ను, వశపరచుకుంటాయి.

46. సముద్రం మధ్యలో ఉన్న వాడికి చిన్న చిన్న చెరువుల వలన ఏమి ప్రయోజనం వుంటుంది. జ్ఞానికి వేదములు వలన ఏమి ప్రయోజనము వుంటుంది?.

47. **कर्मण्येवाधिकारस्ते मा फलेषु कदाचन ।**
**मा कर्मफलहेतुर्भूर्मा ते सङ्गोऽस्त्वकर्मणि ॥2.47**
**కర్మణ్యేవాధికారస్తే మా ఫలేషు కదాచన ।**
**మా కర్మఫలేతుర్భూః మా తే సంగోఽస్త్వకర్మణి ॥ 2.47**
పనులు చేయి కాని దాని ప్రతిఫలితం ఆశించకు ప్రతిఫలం ఆశించి ఏ పని చేయకు.

48. పని చేసేదానికి నీకు అధికారము ఉన్నది అది ఫలించినా, ఫలించక పోయిన సమానభావము కలిగి ఉండుము. ఇది కర్మ యోగము.

49. జ్ఞానులు వారి జ్ఞానాన్ని సంపదా అనుకుంటారు. అజ్ఞానులు వారు ఏమి కర్మ చేసినా ప్రతి ఫలం కోసం ఆశిస్తూ ఉంటారు.

50. సమబుద్ధి కలవారు పాపాన్ని పుణ్యాన్ని గురించి పట్టించుకోరు. అవి పని బాగా అయిన అవ్వకపోయిన నీవు దీనిని అనుసరించుము ఇదే కర్మ యోగము

51. జ్ఞానులు పుట్టుక చావులకు కారణం అయిన కర్మ ఫలాలను త్యాగం వారు మోక్షమును పొందుతున్నారు

52. నీ బుద్ధి ఎప్పుడు అయితే ఆశలు నుండి బయట పడుతుందో అప్పుడే నీకు తేడా కనపడుతుంది.

53. నానా విధాలుగా పరిగెత్తే నీ బుద్ధి నిన్ను కదపలేని స్థితికి వెళ్ళు. అప్పుడే నీకు జ్ఞానము లభిస్తుంది.

**అర్జునుడు :**

54. జ్ఞానము కలిగిన వాడు ఎలా మాట్లాడతాడు. ఎలా కూర్చుంటాడు, ఎలా నడుస్తాడు?

**భగవంతుడు :**

55. ప్రతి కర్మఫలమును కూడా వదిలేసి, ఆశలు లేని వాడు అయి తనని అందరిలోను అందరిని తనలో చూడును.

56. దుఃఖానికి కుంగడు, సుఖానికి పొంగిపోడు, కోపము, కోరికలు, భయముకు చెలింపడు.

57. తన కోసం ఏది కోరుకోడు అనుకూల స్థితిలో ఆనందంగా కాని ప్రతికూల పరిస్థితిలో బాధగా కాని ఉండడు.

58. తాబేలు ఎలా అయితే తన చేతులు కాళ్ళనిలోనికి ముడుచుకొనును అలాగే జ్ఞాని తనని ఇంద్రియాల నుండి తనను లోనికి ముడుచు కొనును.

59. ఇంద్రియాల ద్వారా అన్ని సుఖాలు అనుకొని ఇంద్రియ సుఖం కోసం పరిగెత్తెను. కాని పరమ సుఖాన్ని చూసిన మనిషికి ఇంద్రియ సుఖాలను వదిలేయును.

60. అర్జునా, ఇంద్రియాలు మహాశక్తి కలవి వాటిని నిగ్రహించాలి అని అనుకున్న మనిషిని కూడా వశపరుచుకుంటాయి.

61. సాధకుడు బుద్ధిని స్థిరముగా నిలిపి ఇంద్రియాలను తన ఆధీనంలో ఉంచుకొనెను.
62. నీవు ఎప్పుడు ఇంద్రియ సుఖం గురించి ఆలోచిస్తే అవి ఆశలను పెంచుతాయి. ఆశ తీరనప్పుడు కోపము కలుగును.
63. కోపము వలన జ్ఞానము నశించును. దీని వల్ల నీవు ఏమి తెలుసుకోలేవు నీ జీవితం వ్యర్థం అవుతున్నది.
64. ఇలా జరుగుతుంది అని జ్ఞాని తెలుసుకొని ఇంద్రియాలని స్వాధీనంలో ఉంచుకొని ప్రశాంతతను పొందుచున్నాడు.
65. ఈ ప్రశాంతత వలన తన దుఃఖము నశించును. జ్ఞానము కలుగును.
66. ఇంద్రియ నిగ్రహం లేని వారికి జ్ఞానము కలుగదు. అట్టి వారికి శాంతి లభించదు. మనశ్శాంతి లేని చోట పరమ ఆనందం ఎలా లభించును.
67. నీళ్ళపై తేలుచున్న నావను గాలి ఎలా నెట్టివేయునో ఇంద్రియాలు కూడా మనిషిని నెట్టివేస్తాయి. కనుక మనోనిగ్రహం కలిగి ఉండుము.
68. కనుక శక్తి అంతా ఉపయోగించి మనోనిగ్రహం, స్థిరమైన బుద్ధి కలిగి ఉన్నవాడే జ్ఞాని.
69. సమస్త ప్రాణులకు ఏది రాత్రియో, అచ్చట జ్ఞానికి అది పగలు. ప్రాణులకు ఏది పగలో అది జ్ఞానికి రాత్రి.
70. నదులన్ని ప్రవహించుచు సముద్రాన్ని కలుస్తున్నా సముద్రాన్ని నింపలేక ఉన్నవి. అలాగే ఎన్ని ఇంద్రియ సుఖాలు ఉన్నా జ్ఞానివి కాలేవు, భోగాలు ఉన్నవాడు జ్ఞాని కాలేడు.
71. ఎవరు అయితే ఆశలను వదిలి, కర్మఫలాన్ని వదలి నేను, నాది బంధాలను తెంచుతాడో అట్టి వాడు నాలో ఒక్కడిగా అవుతున్నాడు.
72. ఇదే మోక్షము ఇక్కడికి వచ్చిన తరువాత చావు పుట్టుకలు అనేటివి ఇంక ఉండవు.

# 3. కర్మ యోగం

**అర్జునుడు:**

1. కృష్ణా నీ ప్రకారము కర్మకంటే జ్ఞానము గొప్పది అయితే మరి నువ్వు నన్ను ఎందుకు యుద్ధంలోకి పిలుస్తున్నావు..
2. నీ సలహా నాకు అర్థం కావడం లేదు ఏది అయిన ఒక్క మంచి దారి చూపండి.

**భగవంతుడు :**

3. కాలం అనేది మొదలు అయినప్పుడు నేను ఈ రెండు దారులను ఏర్పాటు చేశాను. జ్ఞాన మార్గము, కర్మ మార్గము.
4. పని చేయకుండా ఎవరు జ్ఞానమార్గంలో ఉత్తీర్ణులు కాలేరు. పని చేయని వారికి స్వేచ్ఛ లేదు.
5. మానవుడు ప్రకృతి పరంగా ఏదో ఒక పని చేస్తూనే ఉంటాడు.
6. కర్మ చేయకుండా కేవలం తన ఆలోచనలను ఇంద్రియ సుఖం వైపు మళ్లించేవాడు. యోగి కాలేడు.
7. ఎవరు అయితే ఇంద్రియాలను తన ఆధీనంలో ఉంచుకొని కర్మలను చేయువారు. ఉత్తమ పురుషులు.
8. నీ ధర్మాలు ఆచరింపుము, పని చేయకుండా ఉండటం కంటే పని చేయడం మేలు. కర్మ చేయకపోతే శరీరం నిలబడదు.
9. నీకై నీవు చేసుకున్న పని వలన బంధనం కలుగుచున్నది. నీ స్వలాభం ఆశింపక పని చేయుము దీనిని కర్మ మార్గం అనుదురు.
10. మనుషుడు మరియు కర్మ మార్గం ఒకేసారి పుట్టాయి. ఈ కర్మ మార్గం ద్వారా ఎప్పుడు పరమానందంలో నిండి ఉంటారు. ఇది నా వాగ్దానం.
11. ఇలాంటి కర్మ మార్గ యజ్ఞాల ద్వారా మీరు, దేవతలు తృప్తి చెందుతారు. వారు మిమ్ములను తృప్తి పరుస్తారు. ఇలా పరస్పరం పరమానందం పొంది మీరు మోక్షమును పొందగలరు.
12. మనుషుల కోరికలను దేవతలు తీరుస్తారు. ఈ భోగములను వాడే అనుభవించువాడు చోరుడు.

13. కర్మమార్గంలో వారి ఆహారంలో పాపము లేదు. కాని కర్మ మార్గంలో లేని వారి ఆహారం పాపముతో ఉన్నది.

14. ప్రాణులన్ని ఆహారము చేత ఉత్పత్తి కలుగును, ఆహారము వర్షము వలన కలుగును. వర్షము కర్మమార్గం వలనే కలుగును.

15. ప్రతి పని పరబ్రహ్మ నుండి పుట్టినది. అతను ప్రతి పనిలో ఉన్నాడు.

16. ఈ మానవ జీవన చక్రం చేయవలసిన పనితో ముడిపడి ఉన్నది. ఎవరు అయితే అతిక్రమించారో వారు ఇంద్రియ సుఖానికి లోనై వారి జీవితం వ్యర్థం చేయుచున్నారు.

17. చేయవలసిన పని గురించి తెలుసుకొని ఆచరించేవాడు మహదానందాన్ని పొందుతున్నాడు ఇక ఇంద్రియ ఆనందాల కోసం పరిగెత్తడు.

18. వీరికి లాభాలు నష్టాలు అనే మాటయే లేదు. జనులు కాని సుఖాలు కాని వీరిని కదపలేవు.

19. వీరు నిరంతరం ప్రపంచ బాగు కోసం కర్మ చేస్తారు. వీరు మోక్షమును పొందుచున్నారు.

20. జనకుడు మరియు ఇంకా చాలామంది ఈ విధంగానే పనులను ఆచరించారు.

21. **यद्यदाचरति श्रेष्ठस्तत्तदेवेतरो जनः।**
**स यत्प्रमाणं कुरुते लोकस्तदनुवर्तते।। 3.21**
**యద్యదాచరతి శ్రేష్ఠస్తత్త దేవేతరో జనః ।**
**స యత్ప్రమాణం కురుతే లోకస్తదనువర్తతే “ 3.21**
మహాపురుషుడు ఏది ఆచరించునో ఇతరులు దానిని అనుసరించును. ఏవి అయితే అతను పాటిస్తాడో ఇతరులు కూడా అవే పాటిస్తారు.

22. మూడు లోకాలలో నన్ను పనిలో బంధించేది ఏది లేదు, నేను పొందాలి. అనుకునేది కూడా లేదు. కాని నేను నిరంతరంగా పని చేస్తున్నాను.

23. నేను కాని నిరంతరం కర్మ చేయడం ఆపితే మనుషులు అందరు నా మార్గమును అనుసరిస్తారు.

24. నేను పనులను చేయడం ఆపినచో విశ్వం నాశనమునకు నేనే కారకుడిని.

25. అర్జునా! అజ్ఞానులు వారి కోసం పని చేస్తారు. జ్ఞానులు ఇతరుల కోసం చేస్తారు.

26. జ్ఞానుల కర్మలను చూచి అజ్ఞానికి గందరగోళంగా అనిపిస్తుంది ఎందుకంటే వాడు ఎప్పుడూ తన కోసం పని చేస్తాడు కాబట్టి.

27. నిజానికి పనులన్నీ ప్రకృతి ఉన్న గుణముల వల్ల జరుగును. అజ్ఞాని పనులను నేనే చేస్తాను అని అనుకుంటున్నాడు.

28. జ్ఞాని గుణములే గుణముల యందు ప్రవర్తించుకొని పనులు చేయుచున్నవి అని తెలుసుకొని సంబంధం లేదు అనుకొనెను.

29. ఎవరు అయితే ప్రకృతి గుణాల చేత ప్రభావితులు అయి ప్రతిఫలాన్ని ఆశిస్తారో వారిని జ్ఞానులు కూడా మార్చలేరు.

30. అన్ని పనులు నాకు సమర్పించి ఏ ప్రతిఫలం ఆశించకుండా యుద్ధము చేయుము.

31. ఎవరు అయితే ఈ పవిత్ర గుణాలని అనుసరిస్తారో కర్మ బంధము నుండి విముక్తి కాగలరు.

32. ఎవరు అయితే దీన్ని ఆనుసరించని వారు అజ్ఞానులు అయి వారి కష్టాలు వారే తెచ్చుకుంటున్నారు.

33. జ్ఞాని కూడా తనకు ఉన్న ప్రకృతి పనులను చేయును కాని ఇంద్రియాలను నిగ్రహిస్తాడు.

34. ఇంద్రియ సుఖాలను కోరుకొనుచు అవి నిన్ను ఆధీనంలో ఉంచుకొనును. అవి నీ దారిలో అతి పెద్ద అడ్డంకులు.

35. నీకు తెలిసిన పనులు మాత్రమే నీవు చేయుము. తెలియనివి ఎంత మంచి పని అయినా దానిని చేయకు. నీకు తెలియని పనుల వలన భయము, అజాగ్రత్త ఏర్పడును.

**అర్జునుడు :**

36. కృష్ణా ! ఏ శక్తి చేత మానవుడు స్వార్థ బుద్ధి కలిగి ఉంటున్నాడు ?

**భగవంతుడు :**

37. ఆశలు, కోపం. రజో గుణం చేత వచ్చినవి ఇవే స్వార్థ బుద్ధికి మూల కారణం.

38. పొగ చేత అగ్ని, మురికి చేత అద్దము, గర్భము చేత శిశువు కప్పబడినట్లు ఆశలు చేత జ్ఞానము కప్పబడి ఉన్నది.

39. ఈ ఆశలు అగ్నితో సమానము. అది ఎప్పుడూ చల్లారదు. అది జ్ఞానానికి ప్రథమ శత్రువు.

40. ఆశలకి ఇంద్రియాలు, బుద్ధి, మనసు, వాహనాల వలె ప్రక్కదారి పట్టించి అజ్ఞానములోకి లాగుతాయి.

41. కనుక అర్జునా! నీ శక్తి అంతా ఉపయోగించి జ్ఞానాన్ని నాశనం చేసే ఈ ఇంద్రియాలని నీ ఆధీనంలో ఉంచుకో.

42. శరీరం కంటే ఇంద్రియాలు గొప్పవి. ఇంద్రియాల కంటే మనస్సు గొప్పది. మనస్సు కంటే బుద్ధి గొప్పది. బుద్ధి కంటే గొప్పది ఆత్మ.

43. ఆత్మ చేత బుద్ధిని వసపరుచుకో బుద్ధిచేత మనస్సుని, మనసు చేత ఇంద్రియాలను వసపరుచుకొని ఆశలను సంహరింపుము.

# 4. జ్ఞాన యోగం

**భగవంతుడు :**

1. నేను ఈ రహస్యాన్ని సూర్యునకు చెప్పాను. సూర్యుడు 'మానుకు' చెప్పెను. మాను ఇక్ష్వాకునకు చెప్పెను.
2. ఈ ప్రకారంగా ఋషులు రహస్యాని తెలుసుకున్నారు. కాని క్రమముగా ఈ రహస్యాలు కనపడడం లేదు.
3. ఈ రహస్యము అతి ఉత్తమమైనది నీవు నా స్నేహితుడివి, నా భక్తుడివి. కనుక నీకు ఈ మార్గమును తెలిపాను.

**అర్జునుడు :**

4. కృష్ణా! మీరు సూర్యుడి కంటే చాలా సంవత్సరాలు తరువాత జన్మించారు. మీరు సూర్యుడికి ఎలా ఉపదేశించారు.

**భగవంతుడు :**

5. అర్జునా! నీకు అనేక జన్మలు గడిచినది. నీకు వాటి గురించి తెలియదు. కాని నాకు తెలుసు.
6. నేను పుట్టుక లేనివాడను. ఎప్పుడు ఉండేవాడిని సమస్త ప్రాణులకు నేను. ఆధారం. నా మాయాశక్తి వలన ఈ పరిమితి అయిన శరీరంను ధరించాను.
7. **यदा यदा हि धर्मस्य ग्लानिर्भवति भारत ।**
   **अभ्युत्थानमधर्मस्य तदाऽऽत्मानं सृजाम्यहम् ॥ 4.7**
   **యదా యదా హి ధర్మస్య గ్లానిర్భవతి భారత ।**
   **అభ్యుత్థానమధర్మస్య తదాత్మానం సృజామ్యహమ్ ॥ 4.7**
   ఎప్పుడు న్యాయానికి హాని కలుగునో, అన్యాయం పెరుగునో ఆ కాలంలో శరీరము ధరించుచున్నాను.
8. **परित्राणाय साधूनां विनाशाय च दुष्कृताम् ।**
   **धर्मसंस्थापनार्थाय संभवामि युगे युगे ॥ 4.8**
   **పరిత్రాణాయ సాధూనాం వినాశాయ చ దుష్కృతామ్ ।**
   **ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే ॥ 4.8**
   నేను ప్రతి కాలం నందు మంచిని కాపాడుటకు చెడును నశింపచేసే దానికి న్యాయాన్ని స్థాపించేదానికి పుడుతున్నాను.

9. ఎవరు అయితే వారి జన్మమున పవిత్ర కర్మలు గురించి తెలుసుకుంటారో పునర్జన్మ లేకుండా మోక్షమును పొందుతున్నారు.
10. స్వార్థబుద్ధి, భయము, కోపము వదిలి పవిత్ర హృదయాలతో నన్ను ఆశ్రయించి వారు జ్ఞాన మార్గములో మోక్షమును పొందుతున్నారు.
11. అన్ని మార్గములు నా దగ్గరకే వచ్చుచున్నవి ఏ మార్గము అయినా ఎంచుకోవచ్చును.
12. కర్మ ఫలమును ఆశించువారు దేవతల పూజ చేస్తున్నారు, అవి త్వరగా నెరవేరుతున్నవి.
13. నాలుగు విధములైన గుణాలు కలిగిన కర్మలు నా నుంచి వచ్చినవి వాటికి ఆధారం నేనే, ఈ సత్యాన్ని గ్రహించరు.
14. నాకు కర్మఫలం మీద ఆసక్తి లేదు. కనుక అవి నన్ను అంటవు. ఎవరు అయితే దీనిని అర్థం చేసుకుంటారో వారికి కర్మబంధాలు ఉండవు.
15. కనుక అర్జునా ఈ రహస్యము తెలుసుకొని కర్మలను ఆచరించుము. నీకు పూర్వం ఉన్న వారు ఈ విధంగా చేసారు.
16. ఏది చేయాలి? ఏది చేయకూడదు ? పూర్వం ఉన్న వారికి కూడా ఈ సందేహాలు ఉన్నవి. ఈ రహస్యాన్ని నీకు ఉపదేశిస్తాను.
17. ఏమి చేయాలో తెలుసుకుంటే ఏమి చేయకూడదో కూడా తెలుసుకోగలవు. అప్పుడు ఏమి చేయకూడదో దానిని వదులుము.
18. చేయాల్సిన కర్మలో చేయకూడని పని దాగి వున్నది. చేయకూడని పనిలో చేయాల్సిన కర్మ దాగి వున్నది అని జ్ఞాని గమనించి తెలుసుకొని కర్మలను చేస్తాడు.
19. ఎవరు అయితే ఇది తెలుసుకొని కర్మలను ఆచరిస్తారో వారిని జ్ఞానులని, ఋషులని అంటారు. ఎందుకంటే అతని ప్రతి కర్మఫలము జ్ఞానము అనే అగ్నిలో దహించుచున్నది.
20. కర్మఫలము ఎవరు అయితే వదిలి ఏమీ ఆశించకుండా ఉంటారో వారు వాస్తవముగా జ్ఞానులు.
21. ఆశలు, ఇంద్రియ సుఖాల నుండి స్వేచ్ఛ కలిగినవాడు. శరీరమును, బుద్ధిని ఆధీనములో ఉంచుకున్న వారి కర్మలు పాపములు అంటుకోవు.

22. వారు స్వేచ్ఛగా సుఖానికి, శోకానికి అతీతంగా వున్న వారికి అంతా ఒకేలాగా కనపడుతుంది.

23. వారు కర్మఫలాల నుండి స్వేచ్ఛగా వారి బుద్ధి, జ్ఞానముతో నిండి ఉంటుంది వారి పాప కర్మలు అంతరించిపోతాయి.

24. ఈ విధంగా కర్మఫలాలను వదిలిన వారిని బ్రహ్మము అని అనుదురు ఈ విధానాన్ని కూడా బ్రహ్మము అనెదరు. వారు చేసిన ప్రతి కర్మ బ్రహ్మమే. కర్మలో ఉన్నదిహొ౹బ్రహ్మమే.

25. కొంతమంది వారి వస్తు సంపదలను ఇతరులకు ఇచ్చి వారి కర్మఫలాన్ని అగ్నిలో కాల్చును.

26. మరి కొంతమంది వారి ఇంద్రియ సుఖాలను అగ్నిలో కాల్చును మరి కొంతమంది ఇంద్రియాలను ప్రపంచ ప్రాణుల బాగు కోసం పని చేయును.

27. కొంతమంది ఆత్మజ్ఞాన సంపద దారిలో పోవుచున్నారు.

28. కొంతమంది సంపదలను, కొంతమంది ఇంద్రియాలను, కొంతమంది కర్మలను, కొంతమంది ఆత్మజ్ఞానము ఆచరిస్తున్నారు.

29. కొంతమంది యోగులు గాలిపీల్చడం, వదలడం యందు ధ్యాస ఉంచుతున్నారు.

30. కొంతమంది ఇంద్రియాలను ఆధీనంలో ఉంచుకొని వారి సేవా యుక్త భావము తెలుసుకొని పాపాలను మాపుకుంటారు.

31. సేవ చేయడం వలన వారు మోక్షమును పొందుతున్నారు. సేవ చేయని వారికి ఈ లోకములో సుఖము లేదు. మరి వచ్చే జన్మలో సుఖము ఎలా ఉండును.

32. ఈ సేవలు కర్మ నుండి సాధ్యము, ఇది తెలుసుకున్నవారు మోక్షమునకు దారి వేసుకుంటారు.

33. కర్మ సంపద కంటే జ్ఞాన సంపద మంచిది. ప్రతి కర్మ లక్ష్యం జ్ఞానము కొరకే.

34. ఈ విషయము ఎవరు తెలుసుకొని ఉన్నారో, భక్తితో వినయముతో వారిని అడుగుము వారు నీకు ఉపదేశం చేస్తారు.

35. అట్టి జ్ఞానాన్ని నీవు ఒక్కసారి తెలుసుకుంటే మళ్ళీ చిక్కుకోవు అన్ని ప్రాణులను నీలో చూడగలవు.

36. ఒకవేళ నీవు పాపాత్ములందరిలో పాపాత్ముడని అనుకున్నా పాప సముద్రాన్ని జ్ఞాన పడవలో దాటివేయగలవు.

37. అగ్ని ఎలాగ అయితే చెక్కను భస్మము చేయునో అలాగే జ్ఞాన అగ్నిలో కర్మలను భస్మము చేయును.

38. జ్ఞానము కంటే పవిత్రమైనది ఏది లేదు. ప్రయత్న పూర్వకముగా వారికి ఆత్మ జ్ఞానము కలుగుచున్నది.

39. ఎవరు అయితే బలంగా నమ్మి జ్ఞానం కోసం ప్రయత్నం చేస్తూ ఇంద్రియాలను నిగ్రహిస్తున్నారో వారు తొందరగా జ్ఞానాన్ని పొంది శాంతిని పొందుతున్నారు.

40. అజ్ఞానులు నమ్మక వారి బలాలు వ్యర్థం చేసుకుంటున్నారు. ఈ లోకాలలో నే కాదు, తర్వాత లోకాలలో కూడా వారికి ఆనందం ఉండదు.

41. కర్మ బంధాలను జ్ఞానము అనే ఖడ్గముతో సంహరించి ఆనందంగా, స్వేచ్ఛగా ఉండము.

42. అర్జునా! నీ హృదయములో వున్న అజ్ఞానమునకు కారణమైన సందేహాలను విజ్ఞానము అనే ఖడ్గముతో రూపుమాపి యుద్ధానికిహొసిద్ధపడు.

# 5. కర్మ జ్ఞాన మార్గాలు

**అర్జునుడు :**

1. కృష్ణా మీరు కర్మమార్గం చెప్పారు. జ్ఞానమార్గం చెప్పారు. ఈ రెండింటిలో ఏ మార్గం మంచిది.

**భగవంతుడు :**

2. కర్మ మార్గం, జ్ఞాన మార్గం ఈ రెండూ మార్గాలు మంచివే కానీ కర్మ మార్గం మంచిది, జ్ఞాన మార్గం కంటే.
3. ఎవరికి ద్వేషం లేదో దేనిపైనా ఇష్టం లేదో సుఖ దుఃఖాలు లేనివాడు కర్మబంధం నుండి విముక్తి కాగలడు.
4. అజ్ఞాని కర్మ మార్గం, జ్ఞాన మార్గం వేరు వేరు అని భావించుచున్నాడు. కాని జ్ఞాని రెండు మార్గాలు ఒకే పరమాత్మకు చేరుతున్నవని తెలుసుకొని రెండు ఒక అనును.
5. జ్ఞాన మార్గం వారి లక్ష్యం. కర్మ మార్గం వారి లక్ష్యం. ఒక్కటే అని చూడలేని వారు అజ్ఞానులు.
6. జ్ఞాన మార్గం అందుకోవడం కష్టం. కర్మమార్గంలోకి రాకుండా, కర్మ మార్గం చేత తొందరగా మోక్షమును పొందుతున్నాడు.
7. కర్మ మార్గం అనుసరించేవాడు మనస్సును, ఇంద్రియాలను వస పరచుకొని తనను అన్ని ప్రాణుల యందు చూచుతున్నాడు. వారు పాపములో చిక్కుపడరు.

8-9 ఎవరు అయితే నిజముని తెలుసుకొని, నేను చేయడం లేదు, అనుకునేవారు. వారు చూసినా, వినినా, మాట్లాడినా, తిన్నా, కదిలినా, నిద్రపోతున్నా, కళ్లు తెరిచినా, మూసినా తాను ఏమి చేయడం లేదు. ఇంద్రియాలు పని చేస్తున్నాయి అని భావిస్తున్నారు.

10. కర్మఫలముల పైన ఆసక్తి లేకుండా ఎవరు ఉంటారో వారు తామరాకు మీద నీటి చుక్క వలె పాపమును అంటుకోరు.
11. కర్మ మార్గమున ఇంద్రియాలు, మనస్సు, బుద్ధి, శరీరము శుద్ధత కొరకు వారు కర్మలను చేయురు.

12. కర్మయోగులు వారి కర్మలను త్యాగించి శాంతిని పొందగలరు. కర్మఫలమును కోరువాడు కర్మల చేత కట్టివేయబడుతున్నాడు.

13 ఎవరు అయితే కర్మ ఫలమును త్యాగిస్తారో వారు తొమ్మిది ద్వారాలు ఉన్న ఊరులో ఆనందాన్ని పొందుతున్నారు.

14. కర్మలకు భగవంతుడు కారణం కాదు. అవి ప్రకృతిలో ఉన్న మూడు గుణాల వలన లభించును.

15. భగవంతుడు ప్రాణులు పుణ్యానికి కాని పాపానికి కాని భాగస్వామి కాదు. జ్ఞానము, అజ్ఞానము చేత కప్పబడి వారు అలా భావిస్తున్నారు.

16. వారి అజ్ఞానము జ్ఞానము చేత నశించి వారికి జ్ఞానము సూర్యుని వలె ప్రకాశించి మోక్షద్వారము కనపడును.

17. పరమాత్మ మీద నిరంతరం అనురక్తి కలిగి ఒకే లక్ష్యం మీద ధ్యాస ఉంచి. అజ్ఞానాన్ని జ్ఞానము చేత నశింపచేసిన వారికి! పునర్జన్మ ఉండదు.

18. జ్ఞాని–జ్ఞానిని, గోవును, ఏనుగును, శునకమును సమదృష్టితో చూడగలదు.

19. అన్నియు బ్రహ్మము నుండి వచ్చినవి కనుక వారు అవి అన్నీ ఒక్కటే అని భావించువారు ఉత్తమ పురుషులు.

20. వీరు మంచికీ ఆనందపడరు, చెడుకీ బాధపడరు. వీరు మాయ నుండి వేరు అయి బ్రహ్మలో ఐక్యము అవుతున్నారు.

21. ఎవరి మీద ఆధారపడకుండా ఈ ఆనందమును అనుభవించు చున్నాడు.

22 ఈ ప్రపంచంలో ఉన్న ఇంద్రియ సుఖాలు, జనన, మరణాలు సంభవించు చున్నవి. జ్ఞాని వీటిని పట్టించుకోరు.

23. ఎవరు అయితే శరీరము విడుచుటకు ముందే కోరికలను కోపాన్ని అదుపులో వుంచుకున్న అతడే యోగి.

24. వారి ఆనందం, ప్రశాంతత, జ్ఞానం వారిలో ఉన్నాయని తెలుసుకొని బ్రహ్మ నిర్వాణ పదవిని పొందుతున్నారు.

25. సర్వ ప్రాణుల కొరకు సదా పని చేయువారు, పాప రహితులై, ఋషులు బ్రహ్మ నిర్వాణమును పొందుతున్నారు.

26. కోరికలు, కోపం, ఎవరు అయితే ఆధీనంలో ఉంచు మార్గమును అనుసరిస్తున్న వారు బ్రహ్మ నిర్వాణమును పొందుతున్నారు.

27-28 కళ్ళు మూసుకొని శ్వాస మీద ధ్యాస ఉన్నవారు ఎప్పుడూ జ్ఞానము మీద ధ్యాస ఉన్నవారు. ఇంద్రియాలను మనస్సు, బుద్ధి ఆధీనంలో ఉంచుకొన్న వాడు కోరికలు, కోపం, భయం నుండి విముక్తుడు.

29. సమస్త లోకములకు అధిపతిని, సమస్త ప్రాణులకు స్నేహితుడను, ఇలా నన్ను తెలుసుకున్న వారికి పరమశాంతి లభించును.

# ౬. ధ్యాన యోగం

**భగవంతుడు :**

1. కర్మ చేయని వాడు యోగి కాలేడు కర్మ చేసి ప్రతిఫలం ఆశించనివాడు యోగి.
2. కర్మ ఫలము ఆశింపని వాడు యోగి. దీనినే సన్యాసము అని అందురు.
3. కర్మఫలము త్యాగము, కర్మయోగ జ్ఞానము, ప్రశాంతత, ధ్యాన మార్గం.
4. కర్మ ఫలం త్యాగము, ఇంద్రియ నిగ్రహము గల మానవుడుని యోగి అనబడును.
5. మనస్సు శక్తి చేత తమను తాము మార్చుకోవాలి. మనస్సే తనకు మిత్రుడు. మనస్సే తనకు శత్రువు. ఎవరు మనస్సును ఆధీనంలో ఉంచుకున్నారో మనస్సు వారికి మంచి మిత్రుడు.
6. ఎవరికి మనస్సు ఆధీనంలో లేదో మనస్సు వారికి శత్రువు.
7. ఎవరు వారి మనస్సు వనపరుచుకొని ఉండునో వారి సుఖం, దుఃఖం, మానము, అవమానము అన్ని ఒకలాగే కనపడి పరమాత్మని చూడును.
8. వారు ఎల్లప్పుడు జ్ఞాన విచారములో నిండి వారి ఇంద్రియాలను వశ పరుచుకొని ఉన్న వారికి మట్టి, రాయి, బంగారం ఒకలాగే కనపడును.
9. వారు మిత్రుల యందు, శత్రువుల యందు, కుటుంబం యందు, మంచి చెడులయందు, ఒకే విధముగా ఉందురు.
10. ఇంద్రియాలను స్వాధీన పరుచుకొని కోరికలు లేనివాడు ప్రశాంత కరము అయిన ప్రదేశములో కూర్చొని శ్వాస యందు ధ్యాస ఉంచును.
11. శుభ్రముగా, ఎత్తుగాను కాక, లోతుగా కాకుండా ప్రశాంతమైన ప్రదేశాన్ని గమనించి, ధ్యానానికి వీలుగా గడ్డి, జింక చర్మము దానిపై ఒక వస్త్రం.
12. దానిపై కూర్చొని బుద్ధిగా ఏకాగ్రతగా శ్వాస మీద సాధన చేయును.
13. శరీరమును, మెడను, శిరస్సును నిటారుగా స్థిరంగా ఉంచి అటు ఇటు చూడకుండా సాధన చేయును.
14. ధ్యానంలో ప్రశాంతంగా, ఇతర విషయాలు ఆలోచించకుండా! ఇదే ప్రధాన లక్ష్యంగా ధ్యానం చేయును.

15. ఇంద్రియాలను, బుద్ధిని తన ఆధీన పరుస్తూ ధ్యానంలో వారు నిర్వాణ స్థితిని, శాంతిని పొందగలరు.
16. అతిగా భుజించు వారికి, అసలు భుజింపని వారికి, అతిగా నిద్రించు వారికి, అసలు నిద్రించని వారికి ధ్యానంలో సార్ధకత ఉండదు.
17. భోజనము, నిద్ర, కర్మ వీటి ఆధీనం లేనివారికి దుఃఖంలో వారి ధ్యానం ముగియుచున్నది.
18. వారి సాధనతో ఇంద్రియాలను, మనస్సుని ఆధీనంలో ఉంచుకొని వారు పరమాత్మలో లీనం అవుతున్నారు.
19. వాయువు లేనిచోట దీపము నిశ్చలముగా ఉండునట్లు యోగి ధ్యానంలో నిశ్చలముగా ఉండును.
20. నిశ్చలమైన ధ్యానంలో నీ గురించి నీకు తెలియును. అప్పుడు నీకు సంపూర్ణంగా శాంతి, స్వేచ్ఛ లభించును.
21. పరమానందం ఇంద్రియాలకు అతీతమైనది. బుద్ధి ఒకటే గ్రహించగలదు. ఆ పరమానందాన్ని ఆనందిస్తూ ఏమాత్రం చెలింపడు.
22. ఇంక ఏ లాభము దీనికంటే అధికము కాదు అని తలంపడు. వీరిని దుఃఖం కూడా చెలింపచేయదు.
23. ధ్యానం ద్వారా దుఃఖ బంధాల నుండి విముక్తుడు కాగలడు. ఈ యోగము. ధృడము అయినది, ఆనందకరం అయినది విసుగు లేకుండా అభ్యాసము చేయవలెను.
24. మనసు పూర్తిగా కోరికలు ఇంద్రియాలను అదుపులో వుంచుకోవాలి.
25. మరల మరల చేయడం ద్వారా క్రమక్రమంగా మనస్సు ఆత్మ యందు స్థిరము అవుతుంది.
26. సహజంగా నిలకడ లేని మనస్సు విషయాల పైన అటు ఇటు కదులును ఆ మనస్సును పదే పదే ఆత్మ యందు స్థిరముగా నిలపాలి.
27. మనస్సును ఆత్మయందు స్థాపించినవాడు అన్ని బంధాల నుండి విముక్తి కలిగి పరమానందాన్ని పొందుతున్నాడు.
28. పాప రహితము అయిన వారు పరమానందాన్ని తొందరగా పొందుతున్నారు.
29. వారు తన ఆత్మను అన్ని ప్రాణులయందు అన్ని ఆత్మలు తన యందు చూచి, అన్ని ప్రాణులు ఒకటే అనే సమాన భావముతో ఉండును.

30. ఎవరు సమస్త ప్రాణులయందు నన్ను చూచునో వారు నా నుండి విడిపోరు.

31. ఎల్లప్పుడు నీ మనస్సుని నా యందు ఉంచిన యోగి తను ఏమి చేస్తున్నా నాతోనే చేస్తున్నాడు.

32. సర్వ ప్రాణులను తనలో సమానముగా చూచువాడు వారి సుఖం దుఃఖమును తనవిగా భావించేవాడు యోగి అని చెప్పబడును.

**అర్జునుడు :**

33-34 సమానభావాలు ధ్యానం చేసే దానికి మనస్సు స్థిరంగా ఉండదు కదా శాంతి ఉండునా దానిని నిగ్రహించడం, గాలిని ఆపడం అంత కష్టం.

**భగవంతుడు :**

35. నీవు చెప్పినది నిజమే మనస్సు అటు ఇటు తిరుగుతూ ఉంటుంది. దానిని అదుపులో పెట్టడం కష్టం కాని అభ్యాసంతో కోరికలు లేకుండా ఉండడం ద్వారా అది సాధ్యపడుతుంది.

36. మనస్సుని వశ పరుచుకొని మానవుడు ధ్యానం చేయడం చాలా కష్టం. మనసును వశపరుచుకున్న మానవుడు తొందరగా ధ్యాన స్థితిని పొందగలడు.

**అర్జునుడు :**

37-39 ఏమి అవుతుంది అతనికి మొదట సాధన ఉన్న మనిషి మనసు చెలించి మధ్యలో చనిపోతే వారి మార్గము వారి లక్ష్యాన్ని చేరుకోక చెదిరిపోయిన మబ్బుల వలె అవుతున్నారు కదా, కృష్ణా ! సందేహాలను మీరు తీర్చండి, ఈ సందేహాలు నన్ను బాధిస్తున్నాయి.

**భగవంతుడు :**

40. అర్జునా! అలాంటి వ్యక్తికి ఏమి కాదు. ఎవరు అయినా మంచి చేస్తే వారు చెడుతో అంతం అవ్వరు.

41-44 అటువంటి వారు మధ్యలో చనిపోతే స్వర్గానికి వెళ్ళి ఆనందాలు, సుఖాలు పొందిన తర్వాత భూమిపై పవిత్రమైన గృహములో జన్మిస్తారు లేదు అంటే ధ్యానం చేసే వారి కుటుంబంలో జన్మిస్తారు, ఇలాంటి జన్మ చాలా కష్టం. పూర్వ సాధన ఎక్కడ నుంచి ఆగిందో అక్కడి నుంచి వారి సాధన మొదలు పెడతారు, వారు పూర్వం చేసిన సాధన వారికి అంటుకొని ఉండును.

45. అనేక జన్మల పిదప వారు కోరికల నుండి విముక్తులై పరమగతిని పొందుతున్నారు.

46. ధ్యానమార్గం కర్మమార్గం కంటే మంచిది. ఇదియే జ్ఞానమార్గం కనుక నీవు యోగివి కమ్ము.

47. ధ్యానం చేసే వారి అందరిలో ఎవరు నన్ను నమ్మి నా భక్తుడు అయిన వాడు. మార్గంలో ఉత్తీర్ణత పొందుతున్నారు

# 7. విజ్ఞానం

**భగవంతుడు :**

1. నీ మనస్సు నాపై ఉంచి, నా భక్తుడవై విను నీ సందేహాలు అన్ని నేను. తీరుస్తాను అపుడు నీకు జ్ఞానము కలుగును.
2. ఈ జ్ఞానము వలన నీకు విజ్ఞానము కలుగును. ఇది తెలిసిన తరువాత ఇంక ఏమి తెలుసుకోవాల్సిన అవసరం లేదు.
3. వేలమందిలో ఒకరు మాత్రమే దీనిని గురించి తెలుసుకోగలుగుతున్నారు. వాళ్ళలో నన్ను కొంత మంది మాత్రమే యాధార్థముగా తెలుసుకోగలుగు తున్నారు.
4. భూమి, నీరు, అగ్ని, వాయువు, ఆకాశం, మనస్సు, బుద్ధి, అహంకారం నా ప్రకృతి ఎనిమిది విధములగా ఉన్నది.
5. ఇది కాక దీనికి ఇంకో అతీంద్రియ ప్రకృతి ఈ విశ్వం అంతటికి ప్రతి ప్రాణికి ఆధారంగా ఉన్నది.
6. సమస్త ప్రాణులకు ఈరెండు విధములైన నా ప్రకృతి కారణం. ఈ జగత్తు పుట్టుక, వినాశనము నా వలనే జరుగుతుంది.
7. నా నుంచి ఏదియు దూరంగా లేదు. ఈ జగత్తులోని ప్రతి ప్రాణి సూత్రంలో మణుల వలే నా యందు ఉన్నది.
8. జలము రుచిని నేనే, సూర్య చంద్రుల కాంతిని నేనే, వేద శబ్ధాని నేనే, మానవులలో ధైర్యాన్ని నేనే.
9. అగ్ని తేజస్సు, ప్రాణుల జీవశక్తి, ఋషులు ఆధ్యాత్మికత నేనే.
10. ఈ జగత్తులో ఉన్న అన్నింటికి నేను బీజము. జ్ఞానవంతులలో జ్ఞానాన్ని నేనే.
11. బలవంతులలో బలాన్ని, కర్మఫలం ఆశించని వారి కర్మను, ప్రాణులలో అధర్మము కాని కోరికను కూడా నేనే!
12. సాత్విక, రాజస, తామస గుణాలు నా నుండి కలుగుచున్నవి కాని నేను వాటిలో లేను.
13. ప్రాణులు అందరు ఈ మూడు గుణాలకు బాధితులే. వీటికి అతీతంగా వున్న నన్ను చూడలేకున్నారు.

14. ఈ మూడు గుణాలను అధిగమించటాకి సాధ్యం కానిది. కానీ నన్ను శరణు కోరినవారు ఈ మూడు గుణాలను దాటగలరు.
15. అజ్ఞాని ఈ మాయలో చిక్కుపడి కర్మలను ఆచరిస్తున్నారు. వారికి నాపై నమ్మకం లేదు.
16. కొంతమంది ఆధ్యాత్మిక జీవితం కొరకు, కొంత మంది జ్ఞానము కొరకు, కొంతమంది జీవిత లక్ష్యం ఏమిటి తెలుసుకొనుట కొరకు నన్ను శరణు కోరుతున్నారు.
17. నాయందు నిరంతరం అనన్య భక్తి కలిగిన జ్ఞాని అతి ఉత్తముడు నేను వారిని ఎక్కువగా ఇష్టపడతున్నాను.
18. అందరిలోకి జ్ఞాని ఉత్తముడు, కాని ఉత్తములలో ఎవరు నా పై మనస్సు ఉ ండి నా భక్తుడు అయిన వాడు మోక్షమును పొందగలడు.
19. అనేక జన్మల తరువాత జ్ఞాని నా భక్తుడు అగుచున్నాడు. అన్నింటిలోను నన్ను గమనిస్తున్నవాడు చాలా అరుదు.
20. అనేక కోరికలతో జ్ఞానాన్ని అపహరించబడిన వారు వారి స్వభావాన్ని బట్టి, కోరికలని బట్టి ఆయా దేవతలను పూజిస్తున్నారు.
21. భక్తుడు ఏ దేవతలను భక్తిశ్రద్ధలతో పూజింప కోరుతున్నారో నేను వారి భక్తిని స్థిరముగా కలుగజేస్తున్నాను.
22. భక్తుడు భక్తి శ్రద్ధలతో దేవతలను ఆరాధించి ఆ అనుగ్రహ ఫలముని పొందుచున్నాడు.
23. ఇతర దేవతలను పూజించువాడు దేవతలను చేరుతున్నాడు. దేవాధి దేవుడైన నన్ను పూజించువారు నన్నే చేరుతున్నారు.
24. అజ్ఞాని జనన మరణాలకు అతీతంగా ఉన్న నన్ను గ్రహింపక సాధారణ మానవుడు అని తలంచుచున్నాడు.
25. అజ్ఞాని నా మాయా శక్తి వలన జనన మరణాలు లేని వాడని తెలుసుకోలేక పోతున్నారు.
26. నాకు జరిగినది తెలుసు. జరుగుతున్నది తెలుసు. జరగబోయేది తెలుసు. కానీ నన్ను ఏ ఒక్కరు పూర్తిగా తెలుసుకోలేకున్నారు.

27. ప్రాణులు అన్ని సుఖదుఃఖాలకు బానిసలు అయి కోరికల మోహంలో పడుతున్నారు.

28. ఎవరు సుఖదుఃఖాలకు బానిసలు కాకుండా కోరికలను జయించిన వారు భక్తితో వుంటారు.

29. ఎవరు నా యందు భక్తి శ్రద్ధలతో వుంటారో వారు జనన మరణ ముక్తులై మోక్షము పొందుతున్నారు.

30. ఎవరు ఈ ప్రపంచాన్ని నడుపుతున్న అధిపతి, ఆదియజ్ఞ, ఆదిదైవ, ఆది ఆత్మ, అక్షర పరబ్రహ్మ స్వరూపుడు మరణకాలం ముందు తెలుసుకొనునో నన్ను చూడగలరు.

# 8. అక్షర పరబ్రహ్మం

**అర్జునుడు :**

1-2 కృష్ణా! అక్షర పరబ్రహ్మ, ఆది ఆత్మ, ఆదిభూత, ఆదిదైవ, ఆదియ అనగానేమి? అవి శరీరంలో ఎలా వుండును? మరణకాలానికి ముందు వీటిని ఎల తెలుసుకోవాలి?

**భగవంతుడు :**

3-4 నాశనం లేని విస్తారమైన ప్రకృతి, అన్నింటికి జన్మనిచ్చింది అక్షర పరబ్రహ్మ, ప్రతి ప్రాణిలో ఉన్నది ఆదిఆత్మ, అన్ని పదార్థాలు చేయబడినది ఆదిభూత, ఆదిదైవ అనగా అన్నీ ఆత్మలకు కారణం,
ఆదియజ్ఞ అనగా కర్మఫలాలను నాకు సమర్పించడం.

5. అంత్యకాలంలో ఎవరు నన్ను స్మరించునో వారు నన్ను పొందు తున్నారు. సందేహం ఏమి లేదు.

6. మానవుడు ఏ భావములతో అయితే మరణిస్తున్నారో వారు ఆ స్వరూపం పొందుతున్నారు.

7. కావున నన్నే స్మరిస్తూ యుద్ధం చేయుము. నీ మనస్సుని, బుద్ధిని నా యందు నిలిపిన నన్నే పొందగలవు.

8. నిరంతరం నా పై ధ్యాస ఉంచి వేరే ధ్యాస లేకుండా ఉండేటట్లుగా ప్రయత్నించుము నీవు నన్నే పొందగలవు.

9. భగవంతుడు అన్నింటికి కారణం. అణువు కంటే సూక్ష్మమైన వాడు, సర్వ ప్రాణులని పోషించువాడు, సూర్యుని వలె ప్రకాశించువాడు అజ్ఞానాంధకారాన్ని నాశనం చేయువాడు.

10. అంత్యకాలం నందు నీ ధ్యాస కనురెప్పల మధ్య నిలిపి నిశ్చలము అయిన మనసుతో స్మరించుము నీవు పరమ పురుషుని చేరుదువు.

11. వేదముల సారము ఏమి చెబుతుంది అనగా, ఎవరు మోక్షమును పొందగలరు. అంటే ఎవరు కోరికల నుండి మనస్సుని, బుద్ధిని తన ఆధీనంలో ఉంచుకొని వారి జీవితాన్ని ఆ పరమాత్మకు అంకితం చేసిన వారు మోక్షమును పొందుతున్నారు.

12. ఇంద్రియాలను, మనస్సు, బుద్ధిని నిగ్రహించి హృదయము నా యందు నిలిపి అంత్యకాలం వరకు నన్ను స్మరించుము.

13. బ్రహ్మ స్వరూపము అయిన ఓం అనే అక్షరమును ఉచ్చరించుము నీవు. శరీరాన్ని వదిలి అక్షర పరబ్రహ్మ స్వరూపాన్ని పొందెదవు.

14. వేరే దానిని అంటకుండా నిరంతరం నన్ను స్మరించువారికి వేరే దానిని తగలకుండా నేను అందుకోవడం చాలా తేలిక.

15. మహాత్ములు నన్ను చేరిన తరువాత దుఃఖానికి నిలయం అయిన శరీరాన్ని పొందరు.

16. అర్జునా ఈ ప్రపంచంలో ప్రతి ప్రాణికి పునర్జన్మ కలదు. నన్ను చేరిన వారికి పునర్జన్మ కలుగదు.

17. వేయి యుగాలు బ్రహ్మకు ఒక పగలు. వేయి యుగాలు బ్రహ్మకు ఒక రాత్రి. దీనిని తెలుసుకొనము.

18. జగత్తు బ్రహ్మ పగటి కాలము నందు పుడుతున్నది. బ్రహ్మ ఒక రాత్రి కాలము నందు జగత్తు లీనము అవుతున్నది.

19. పుడుతున్నది లీనము అవుతున్నది పగలు రాత్రి వలె వున్నది.

20. ఈ జగత్తు అంతా రాత్రి పగలు వలె పుడుతూ, లీనము అయిన వాటికి ఆధార సాక్ష్యంగా ఉన్న నాలోనే జరుగుతున్నది. అన్ని నాశనం అయినా అది మాత్రం నాశనం కాదు.

21. దీనినే మోక్షము అందురు. ఇక్కడకు వచ్చిన తరువాత వారికి పునర్జన్మ వుండదు.

22. ఈ పరమాత్మ చేతనే ఈ జగత్తు అంతా వ్యాపించి ఉన్నది అది అనన్య భక్తి ద్వారానే లభించును.

23. ఎవరు మరణించిన తరువాత తిరిగి శరీరమును పొందుతున్నారో ఎవరు మోక్షమును పొందుతున్నారో అని రెండు కాలములు ఉన్నవి.

24. సూర్యుడు ఉత్తరంలో వున్నప్పుడు వెలుగు, అగ్ని, తేజస్సు అక్షర పరబ్రహ్మ మోక్షమునకు తీసుకొనిపోవును.

25. సూర్యుడు దక్షిణంలో వున్నప్పుడు చీకటి, రాత్రి, పొగ అవి పునర్జన్మను సూచించుచున్నవి.

26. ఈ రెండు మార్గాలను శుక్ల, కృష్ణ మార్గములు అని అందురు. ఒకటి మోక్షమును మరి ఒకటి పునర్జన్మకు తీసుకొని పోవుచ్నునవి!

27. ఈ రెండు మార్గాల జ్ఞానమును తెలిసికొని యోగివి కమ్ము..

28. వేదాల సారము అయిన ఈ విషయము తెలుసుకొని, కర్మ ఫలాలను ఆశింపక ఉత్తిష్టమైన అక్షర పరబ్రహ్మ పదవిని పొందగలవు.

# 9. రాజ విద్య - రాజ రహస్య

**భగవంతుడు :**

1. నీవు నా భక్తునివి కనుక నీకు కొన్ని రహస్యాలు చెప్తాను దీని వలన నీకు జ్ఞానము విజ్ఞానము కలిగి మోక్షము కలుగును.
2. అన్ని జ్ఞానాల కంటే ఇది చాలా గొప్పది. చాలా రహస్యం అయినది, పవిత్రమైనది, ప్రత్యక్షముగా అనుభవించవచ్చును సాధన చేత.
3. ఈ మార్గమున విశ్వాసము లేనివారు నన్ను పొందలేరు. వారు మళ్ళీ పుడుతూ మరణిస్తున్నారు.
4. నిరాకారము అయిన బ్రహ్మనైన నా చేత ఈ జగత్తు అంతా వ్యాపించి ఉన్నది అన్ని ప్రాణులు నా వల్ల ఉన్నవి. నేను వాటి వలన లేను.
5. అన్ని ప్రాణులను నేనే సృష్టించి, పోషించునది అయినా అవి నన్ను అంటుకోవు.
6. అవి ఎలా కదులును అంటే, గాలి ఎలా కదులుతుందో ఆకాశంలో అలా కదులును.
7. ఓ కౌంతేయా! అంత్యకాలం వచ్చిన తరువాత అన్ని ప్రాణులు ఈ ప్రకృతిలో లీనము అవుతున్నవి, ప్రారంభకాలం వచ్చినప్పుడు మళ్ళీ వాటిని సృష్టిస్తున్నాను.
8. ప్రకృతి స్వభావాన్ని బట్టి బ్రహ్మ మళ్ళీ మళ్ళీ జగత్తును నిర్మిస్తున్నది నాశనము చేయుచున్నది.
9. ఈ కర్మలు నన్ను బాధించవు. నన్ను అవి అంటుకోవు.
10. అర్జునా! నేను సాక్షిగా ఉన్నప్పుడే ఈ ప్రకృతి చరాచర జగత్తు సృష్టించుచున్నది, కదుపుతున్నది.
11. అజ్ఞాని నా బ్రహ్మ స్వరూపాన్ని చూడలేకున్నాడు. అది నా పరిమితి శరీరం కంటే చాలా అతీతంగా ఉన్నది.

12 అలాంటి వారి ఆశలు నిరాశలై, రాక్షసి, అసుర, స్వభావమును పొందుతున్నారు.

13. మహాత్ములు సకల ప్రాణులకు మూల కారణం అయిన నా స్వరూపము తెలుసుకొని నిరంతరం నన్ను సేవించి ప్రార్థన చేస్తున్నారు.
14. వారి అనుమానాలు అన్ని తొలగి వారు ధృడముగా నిరంతరము నన్ను భక్తితో సేవించుచున్నారు.

15. మరికొందరు జ్ఞాన మార్గమున ఆధ్యాత్మిక జ్ఞానాన్ని పొందు తున్నారు. కొందరు ఉన్నది ఒక్కటే అని భావిస్తారు. కొందరు అన్నీ ఒక్కటే అని భావిస్తారు.

16. నేనే కర్మని, నేనే జ్ఞానాన్ని, నేనే పిండాన్ని, నేనే మంత్రమును. యజ్ఞాన్ని నేనే. అందులో తీసుకునే అగ్నిని నేనే.

17. సమస్త జగత్తుకు ఆధారం నేనే. తల్లిని నేనే. తండ్రిని నేనే. తాతయ్యను కూడా నేనే. ఓంకారమును నేనే. పవిత్రం చేసేవాడిని నేనే. ఋగ్వేద, యజుర్వేద, సామ వేదాలను నేనే.

18. జగత్తును భరించేది, పోషించేది నేనే. అందరి స్వామిని, అందరి నివాసాన్ని నేనే, జగత్తుకు మొదలు, మధ్య, అంతాన్ని నేనే, భజన, అర్చన నేనే.

19. నేను సూర్యునికి వేడిని ఇస్తున్నాను. సముద్రాల నుండి నీటిని గ్రహించి వర్షరూపములో వదులుతున్నాను. నేనే అమరత్వాని, మరణాన్ని నేనే, కనపడేది నేనే, కనపడనిది నేనే.

20. వేదాలు అనుసరించి కర్మలను ఆచరించువాడు, పాపరహితుడై స్వర్గప్రాప్తి కలిగి, సర్వభోగాలను అనుభవించును.

21. సర్వభోగాలు అనుభవించిన తరువాత పుణ్యాలు సమాప్తం కాగానే మళ్లీ మృత్యు లోకమునకు ప్రవేశిస్తున్నారు. ఈ విధంగా వేదాలను అనుసరించువారు స్వర్గానికి, మృత్యులోకానికి వచ్చిపోవుచున్నారు.

22. నన్ను ఎవరు అయితే నిరంతరము భక్తి శ్రద్ధలతో సేవించి భజించిన వారి యోగ క్షేమములు నేనే చూస్తున్నాను.

23. అర్జునా! శ్రద్ధతో ఇతర దేవతలను పూజించే వారు నిజానికి నన్నే పూజిస్తున్నారు. వారు నన్ను గ్రహించలేకున్నారు.

24. సకల పూజలకు స్వామిని నేనే, నా ప్రకృతి స్వరూపమని తెలియని వారు అజ్ఞానులై మళ్ళీ పుడుతున్నారు.

25. దేవతలను పూజించువారు దేవతలను, పూర్వీకులను పూజించువారు పూర్వీకులను, భూతప్రేతాలను పూజించువారు భూతప్రేతాలను పొందు తున్నారు. నన్ను పూజించేవారు నన్ను పొందుతున్నారు.

26. పరమభక్తితో సమర్పించిన పత్రము కాని, పుష్పము కాని, ఫలము గాని, జలము గాని నేను ఆనందంగా స్వీకరిస్తున్నాను.

27. నీవు చేసే కర్మలను, భుజించు ఆహారమును, నీవు చేసే యజ్ఞలను, బాధలను నాకు సమర్పించుము.
28. ఈ విధంగా నీవు కర్మబంధనం నుండి విముక్తుడై నన్ను చేరగలవు.
29. సకల ప్రాణుల యందు నాకు సమభావము ఉన్నది. నాకు ప్రియుడు గాని అప్రియుడు గాని లేడు కాని నన్ను భక్తితో ప్రేమించువారు నాతో, నేను వారితో ఉన్నాను.
30. పాపాత్ములు కూడా అనన్య భక్తి కలవారుగా మారుతున్నారు, నన్ను భజించడం, సేవించడం వలన.
31. వారు తొందరగా న్యాయం వైపు వచ్చి పరమ శాంతిని పొందుతున్నారు. నా భక్తులు ఆపదలకు గురి కారు.
32. వారు ఎటువంటి పాపాత్ములు అయినా వారు పరమగతిని పొందుతున్నాడు.
33. పుణ్యాత్ములు, ఋషులు, యోగులు నన్ను శరణు పొంది పరమ పదమును చేరుకుంటున్నారు. కనుక శరీరంలో నిరంతర నన్నె సేవించి భజించి ముక్తుడివి కమ్ము.
34. నీ మనస్సు, బుద్ధి నా మీద లగ్నము చేయుము. నా భక్తుడివి కమ్ము. నన్ను పూజించుము. చివరికి నన్ను పొందగలవు.

# 10. ప్రకృతిలో ప్రధానమైనవి

**భగవంతుడు :**

1. అర్జున నాకు నీ మీద ప్రేమ ఉన్నది. కనుక నీకు ఇంకా కొన్ని చెప్పాలని అనుకుంటున్నాను ఆలకించు.
2. దేవతలు కాని ఋషులు కాని తెలుసుకోలేకున్నారు. వారు ఏ విధముగా వచ్చారో.
3. ఎవరు సకల లోకాలను ప్రభువును అయిన నన్ను పుట్టుక, చావు లేని వాడిని అని తెలుసుకున్నారో వారు పాపాల నుండి విముక్తి అవుతున్నారు.

4-5 జ్ఞానము, క్షమ, సత్యం, సుఖం, దుఃఖం, భయము, ధైర్యము, గౌరవము, అగౌరవము, అహింస, దానము, సమానత్వం, ఆధ్యాత్మకత ఇవి ప్రాణులకు నా వల్లనే కలుగుతున్నాయి.

6. సప్త మహర్షులు, నలుగురు మునులు నా నుంచి జన్మించినారు వారి నుండి సమస్త ప్రాణులన్ని జన్మించినవి.
7. ఎవరు అయితే నా శక్తి తత్వమును తెలుసుకొనునో వారు నాలో ఐక్యం అవుతున్నారు.
8. సమస్త జగత్తుకు ప్రాణులకు మూల కారకుడను నేనే, జ్ఞానులు దీనిని తెలుసుకొని భక్తి శ్రద్ధలతో నిరంతరం నన్ను సేవించుతున్నారు.
9. వారి మనస్సు నా యందు లగ్నము చేసి, కర్మలను నాకు అంకితం చేసి, నా మహత్యము తెలుసుకొని ఒకరికొకరు తెలుపుకొని పరమానందాన్ని పొందుతున్నారు.
10. అట్లు నిరంతరం నన్ను సేవిస్తున్న భక్తులకు, నేనే వారికి ఆధ్యాత్మిక జ్ఞానాన్ని కలిగిస్తున్నాను.
11. ఈ జ్ఞాన దీపము ద్వారా వారికి అంధకారము తొలగుతున్నది.

**అర్జునుడు :**

12. నీవు పరబ్రహ్మావి. పరంధాముడివి. పరమ పవిత్రుడవు. పుట్టుక లేనివాడివి. అనంతుడివి.

13. నారదుడు, అసితుడు, దేవలుడు, వ్యాసమహర్షి ఈవిధంగానే చెప్పారు. ఇప్పుడు మీరే చెపుతున్నారు.
14. కృష్ణ నీవు చెప్పినది అంతా అక్షర సత్యము. నీ స్వరూపాన్ని దేవతలు కాని రాక్షసులు కాని తెలుసుకోలేకున్నారు.
15. ఓ దేవాధిదేవా, ఓ జగన్నాథా, ఓ పురుషోత్తమా, నీ స్వరూపం నీకే బాగా తెలియును
16. సమస్త లోకాలు నీ ఆది భూతాల ద్వారా వ్యాపించినవి. అవి సంపూర్ణంగా తెలుపుము.
17. నిన్ను నిరంతరం చింతన చేయుటకు, నేను ఏ విధంగా తెలుసుకోవాలి. నిన్ను ఏ రూపాలలో చింతన చేయాలి.
18. నీ విస్తారమైన భూతాలను నాకు ఇంక తెలుపుము.

**భగవంతుడు :**

19. ఈ ఆదిభూతాలు అన్ని నీకు గోచరము కావు కనుక నీకు వీటిలో ప్రధానం అయినవి చెప్తాను.
20. సమస్త ప్రాణుల హృదయాలలో ఉన్న ఆత్మను నేనే, ప్రాణులకు ఆది, మధ్యము, అంతము నేనే.
21. సూర్య దేవతలలో విష్ణువును, వెలిగే వారిలో సూర్యుడిని నేనే, వాయు దేవతలలో మరీచిని, రాత్రి యందు చంద్రుని నేనే,
22. వేదములలో సామవేదాన్ని, దేవతలలో ఇంద్రుని నేనే, ఇంద్రియాలలో మనస్సుని, ప్రాణులలో స్పృహని నేనే.
23. రుద్రులలో శంకరుడిని, ధనికులలో కుబేరుడిని నేనే, వసువులలో అగ్నిని, పర్వతములలో మేరుని నేనే.
24. పురోహితులలో బృహస్పతిని, సేనాపతులలో కుమారస్వామిని, జలములలో సముద్రాన్ని నేనే.
25. మహర్షులలో భృగువును, శబ్దములలో ఓంకారాన్ని నేనే, యజ్ఞములలో జపయజ్ఞమును, పవిత్ర శిఖరాలలో హిమాలయ శిఖరాన్ని నేనే.
26. వృక్షములలో అశ్వత్థ వృక్షమును, దేవర్షులలో నారదుడను నేనే, సిద్ధులలో కపిలని, గంధర్వులలో చిత్రరధుడను నేనే.
27. గజములలో ఐరావతము, మనుష్యులలోరాజును నేనే.

28 ఆయుధాలలో వజ్రాయుధమును, ఆవులలో కామధేనువు నేనే. సంతానానికి కారణమైన మన్మధుని, సర్పములలో రాజు వాసుకిని నేనే.

29. పవిత్ర పాములలో ఆదిశేషుడను, జలములకు అధిపతియైన వరుణుడను. నేనే, పూర్వీకులలో ఆర్యయముడను, శాసకులలో యముడును నేనే.

30. రాక్షసులలో ప్రహ్లాదుడను, గణికులలో కాలము నేనే. మృగములలో సింహాన్ని, పక్షులలో గరుత్మంతుడను నేనే.

31. పవిత్రం చేసే వాటిలో వాయువును, యోధులలో రాముడిని నేనే, చేపలలో మొసలిని, నదులలో గంగానదిని నేనే.

32. సృష్టికి ఆది, మధ్యము, అంతము నేనే! విద్యలలో ఆధ్యాత్మిక విద్యను, వాదించు వారిలో వాదన నేనే.

33. అక్షరములలో "అ" కారము, సమాసములలో ద్వంద్వ సమాసము నేనే, అనంత కాలమును నేనే, అనంత ముఖ దాతను నేనే.

34. అన్ని ప్రాణులను హరించు మృత్యువును, సమస్త ప్రాణుల పుట్టుకకు కారణం నేనే, కీర్తి, వాక్కు, దయా, ఓర్పు, మేధాశక్తిని నేనే.

35. గానము చేయుటకు అనువైన వాటిలో బృహత్, మంత్రాలలో గాయత్రీ మంత్రము నేనే, నెలలో మార్గశిరమును, కాలాలలో వసంతకాలాన్ని నేనే.

36. వంచకులలో జూదమును, ప్రభావశాలులలో ప్రభావము నేనే, విజేతలలో జయము, ధర్మపరులలో మంచిని నేనే.

38. శిక్షించువాటిలో దండమును, జయించు వాటిలో నీతిని నేనే. తెలియని వాటిలో మౌనాన్ని, జ్ఞానవంతులలో జ్ఞానాన్ని నేనే.

37. వృష్టి వంశంలో వాసుదేవుని, పాండవులలో అర్జునుడను, మునలలో వ్యాసుడుని, కవితలలో కవిని.

39. సర్వ ప్రాణులలో కారణమైన బీజమును నేనే. ఈ చరాచర ప్రపంచమున నేను లేనిది ఏది లేదు.

40. నా దివ్య ఆది భూతములకు అంతం అనేది లేదు. కాని నీకు కొన్ని చెప్తాను..

41. ఎక్కడ అయితే నీకు పరాక్రమము, తేజస్సు, ఆధ్యాత్మికత చూస్తున్నావో అవి అన్నీ నా అనువు అంత అంశము నుండి కదులుతున్నవి.

42. అర్జునా, ఇన్నీ తెలుసుకోనవసరం లేదు. ఈ సంపూర్ణ జగత్తును కేవలం నా అతీంద్రియ శక్తిలో అనువు అంత శక్తితో వ్యాపించి ఉన్నది.

# 11. విశ్వ రూప దర్శనం

**అర్జునుడు :**

1. నన్ను అనుగ్రహించి అతి రహస్యమైన ఆధ్యాత్మికత రహస్యాలను తెలిపినావు నా మోహము తొలగినది.
2. ఓ కమల నేత్రాల కృష్ణా, సమస్త ప్రాణుల ఉత్పత్తి గల కారణమును వింటిని, నీ శాశ్వత వాణి కూడా వింటిని.
3. నీ గురించి చెప్పినది విన్నది అంతా సత్యమే, నీవు ఏ రూపములో ఈ జగత్తును సృష్టించి, పోషించి లయం చేసే జ్ఞాన, ఐశ్వర్య, శక్తి ఆ బలమైన రూపాన్ని చూడాలి అని అనుకుంటున్నాను.
4. ఓ భగవాన్! నీ రూపమును చూచుటకు నేను అర్హుడని నీవు భావించితే శాశ్వతమైన విశ్వరూపాన్ని నాకు చూపుము.

**భగవంతుడు :**

5. అర్జున అనేక వర్ణములైన అనేక సోభితాలు అయిన నా దివ్య రూపమును చూడుము.
6. రుద్రులను అశ్విని కుమారులను దేవతలను నాయందు చూడుము. ఇంతకముందు చూడని అనేక అద్భుతాలను చూడుము.
7. నా రూపములో ఒక్క చోట ఉన్న జగత్తును చూడుము నీవు చూడాలి అని అనుకున్నవన్నీ ఈ శరీరమున దర్శించుము.
8. ప్రస్తుతం ఉన్న దృష్టితో చూడలేవు కనుక నీకు, దివ్య దృష్టిని ప్రసాదిస్తున్నాను ఈ నా రూపమును దర్శించుము.

**సంజయుడు :**

9. ఓ రాజా, పాపాలను హరించువాడు అయిన భగవానుడు ఈ విధముగా పలికి తన సంపూర్ణమైన విశ్వరూపమును అర్జునకు చూపెను.

10-11 అర్జునుడు చూచిన ఈ రూపము నందు అనంత ముఖములతో, అనేక దివ్యాభరణ శోభితముతో, దివ్య అస్త్రములను చేపట్టి ఉండెను. పుష్పమాలను, దివ్యమైన వస్త్రాలను ధరించి ఉన్న ఆ రూపము నుండి దివ్య చందన పరిమళాలు గుబాళించు చున్నవి. ఈ విశ్వరూపమును అర్జునుడు చూసెను.

12. ఆకాశమున వేల సూర్యులు ఒక్కసారి ఉదయిస్తే వచ్చే అంత కాంతి ఈ రూపానికి సాటి లేదు.

13. అర్జునుడు ఆ దేవాధి దేవుని శరీరము నందు వేరు వేరుగా ఉన్న బ్రహ్మాండములు ఒక్కచోటనే దర్శించెను.

14. అద్భుతమైన ఈ విశ్వరూపాన్ని చూసి అర్జునుడు ఆశ్చర్యంతో పులకించి శిరస్సు వంచి చేతులు జోడించి ఇట్లు అనెను.

**అర్జునుడు :**

15. నీవంటి స్వరూపము నందు సకల దేవతలు, నానా విధాలు గల ప్రాణులు, కమలము మీద కూర్చున్న బ్రహ్మ, శంకరుడు, సమస్త ఋషులు, దివ్య సర్పాలను చూచుచున్నాను.

16. లెక్కించుటకు వీలు లేని చేతులు, ఉదరములు, ముఖములు, నేత్రాలు నిన్ను అన్నీ ప్రదేశాలలో ఆది, మధ్యము అంతము లేకుండా చూస్తున్నాను. జగత్తు అంతా నీ రూపము నందు చూస్తున్నాను.

17. కిరీటము, గద, చక్రమును ధరించి అంతటా తేజస్సుతో కాంతులను విరజిమ్ముతున్న నిన్ను దర్శించుచున్నాను. సూర్యుడు అన్ని వైపుల నుండి కాంతిని వెలిగినట్లు ఉన్నది.

18. పరబ్రహ్మ స్వరూపానివి నీవే, ఆది పురుషుడివి, న్యాయ రక్షకుడివి, అందరు తెలుసుకోవలసిన వాడవు.

19. ఆది, మధ్య, అంతము లేని వాడవు, అపరిమిత శక్తి కలవాడవు, సూర్య చంద్రులు నీ నేత్రా అగ్ని వలె నీ నోరు, ముఖ తేజస్సు చేత ఈ జగత్తును. తపింప జేయుచున్నావు.

20. స్వర్గము నుండి భూమి వరకు అంతటా నీవే అన్ని వైపులా వ్యాపించి ఉన్నావు నీ భయంకర రూపమును చూచి మూడు లోకాలు దద్దరిల్లుచున్నవి.

21. దేవతలు అందరు నీలోనే ఉన్నారు. కొంతమంది భయపడి నీ గుణాలను కీర్తించుచున్నారు. మహర్షులు నీ స్తోత్రాలు ప్రార్థించు చున్నారు.

22. రుద్రులు, దేవతలు, అశ్విని కుమారులు, మునులు, గంధర్వులు నీ కనుమేరలో ఉన్నారు.

23. అసంఖ్యములైన నీ నేత్రాలను, చేతులను, పాదాలను, ఉదరములను చూచి అందరు భయపడుచున్నారు.

24. నీ రూపము అంతరిక్షమును తాకుచున్నది. అనేక వర్ణాలతో వెలుగుతున్నది. విశాల నేత్రాలతో ముఖములతో నీ రూపమును చూచి నా హృదయము కరిగింది. నా ధైర్యము తొలగి శాంతి పొందలేకున్నాను.

25. ఓ జగన్నాథా, భయంకరమైన కోరలతో ఉన్న నీ ముఖములు ప్రళయ జ్వాలలుని కక్కుతున్నది. వాటిని చూచి నాకు దిక్కులు తెలియకున్నది. ఓ దేవాధి దేవా, ప్రసన్నుడవు కమ్ము.

26. ఇక్కడ ఉన్న దృతరాష్ట్రపుత్రులు ఇతర రాజులు నీలో ప్రవేశిస్తున్నారు. భీష్ముడు, ద్రోణుడు, కర్ణుడు ప్రధాన వీరులు అందరు.

27. అందరూ నీ భయంకరమైన కోరలు గల ముఖము నందు ప్రవేశిస్తున్నారు. అందరూ నీ కోరల మధ్య నలుగుతున్నారు.

28. అనేక నదులు సముద్రములో కలిసినట్లు వీరులు అందరు నీలో ప్రవేశిస్తున్నారు.

29. వీరులందరు నీ నోళ్ళ యందు నాశనము గోరి ప్రవేశిస్తున్నారు.

30. ఓ విష్ణు, ప్రజ్వలించే నీ ముఖము సమస్త లోకమును అన్ని వైపుల నుండి కబళించి ఉన్నది. నీ తేజస్సు చేత సమస్త జగత్తు తపింప జేయుచున్నది.

31. ఉగ్రరూపుడవు అయిన నీవు ఎవరో దయతో నాకు తెలుపుము. సమస్త జగత్తు ఉత్పత్తికి ముందు ఉన్న ఆదిపురుషుడైన నీ ప్రకృతి నాకు బోధపడటం లేదు.

**భగవంతుడు :**

32. నేను లోకాలు అన్ని నాశనం చేయడానికి వచ్చిన కాలాన్ని, ఇప్పుడు ఈ వీరులను రూపుమాపుటకు వచ్చాను నీవు చంపకున్నను ఈ యుద్ధంలో ఉన్న వీరులందరూ జీవించి ఉండరు.

33. కనుక లేచి శత్రువులను జయించి రాజ్యమును అనుభవించుము, వీరులందరు నా చేత సంహరించ బడుతున్నారు. నీవు నా ఆయుధానివి.

34. భీష్మ, ద్రోణ, జయద్రధ, కర్ణ వీరులను నేను సంహరించిన వారిని నీవు చంపుము. నీ శత్రువులను తప్పక జయించుము.

**సంజయుడు:**

35. ఓ రాజా, కృష్ణ పరమాత్మ మాటలు విని అర్జునుడు వణుకుతూ నమస్కరించి భయముతో తడబడుతూ ఇలా అనెను.

**అర్జునుడు :**

36. కృష్ణా ఈ జగత్తు అంతా నీ నామములో ఆనందంగా అనురాగముతో పొంగిపోవుచున్నది. భయము గల రాక్షసులు పారిపోవుచున్నారు.

37. నీవు సర్వ శ్రేష్టుడు అయిన ఆది బ్రహ్మవి, జగత్తు ఉత్పత్తికి కారణం అయిన బ్రహ్మకే నీవు మూల కారణం. ఒకటి అవును ఒకటి కాదు అన్నీ నీవే. కనుక నీకు నమస్కరింపక ఎలా ఉండను.

38. నీవు ఆది దేవుడవు, పురాణ పురుషుడవు, మోక్ష ప్రదాతవు సర్వ వేదములు తెలిసినవాడవు. ఈ జగత్తు అంతయు నీ చేత వ్యాపించి ఉన్నది.

39. వాయువు, యముడు, అగ్ని, వరుణుడవు, చంద్రుడు, బ్రహ్మ, జగత్తుకి తండ్రివి నీవే, మళ్ళీ మళ్ళీ నీకు నమస్కారములు.

40. నీవు నాకు ముందు ఉన్నావు వెనుక ఉన్నావు అన్ని వైపుల నీకు నమస్కారములు నీవు జగత్తు అంతా వ్యాపించి ఉన్నావు అంతా నీవే.

41-42 మన స్నేహంలో మిమ్మల్ని చాలాసార్లు అగౌరవించాను. పట్టించుకోలేదు. ఆడుకున్నాం, కలిసి భోజనం చేశాము. ఈ అపరాధాలకు నన్ను క్షమించండి కృష్ణా.

43. ఈ సమస్త జగత్తుకి నీవే తండ్రివి, నీవే గురువువి ఈ మూడు లోకాలలో నీకు సమానమైన వారు ఎవరూ లేరు.

44. నా శరీరము నీ పాదాలపై ఉంచుతున్నాను. నన్ను ఆశీర్వదించు, తండ్రీ కుమారుడిని, స్నేహితుడు – స్నేహితుడిని, ప్రేమించిన వారు ప్రేమించిన వారిని ఎలా క్షమిస్తారో అలా నన్ను క్షమించుము.

45-46 ఇంతకు ముందు ఎప్పుడూ చూడని రూపాన్ని నేను ఇప్పుడు చూస్తున్నాను.. నేను భయంతో నిండి ఉన్నాను. కనుక నీ విష్ణు రూపాన్ని నాకు దర్శనం ఇవ్వు కిరీటము, గద, శంఖము, చక్రము గల నీ సహజ సుందరమైన రూపాన్ని దర్శింప కోరుతున్నాను కృష్ణా

**భగవంతుడు :**

47. అర్జునా, నీ కోరిక మేరకు నేను నా విరాట స్వరూపాన్ని దర్శింప చేశాను. ఈ స్వరూపము ఆది, మధ్య, అంతము లేనిది, నీవు తప్ప ఇంక ఎవ్వరూ దర్శించలేరు.
48. వేదాల వలన కాని, యజ్ఞాల వలన కాని, దానాల వలన కాని, పుణ్యకార్యాల వలన కాని మానవ లోకం నా విశ్వ రూపాన్ని చూడలేదు.
49. నా భయంకర రూపాన్ని చూసి నీవు భయపడకు, నీ హృదయాన్ని ఆనందింప చేసే భయాన్ని పోగొట్టే సుందరమైన రూపాన్ని దర్శించు.

**సంజయుడు:**

50. ఇలా మాట్లాడి దేవాది దేవుడు మొదట విష్ణు రూపమును పిదప సౌందర్య రూపమైన తన కృష్ణ స్వరూపాన్ని దర్శనమిచ్చి అర్జునుని భయాన్ని పోగొట్టెను.

**అర్జునుడు :**

51. కృష్ణా, నీ అతి సుందరమైన మానవ రూపాన్ని చూసి నా హృదయం ఆనందంగా ఉన్నది. సహజ స్థితికి వచ్చాను.

**భగవంతుడు :**

52. నీవు చూసిన విశ్వరూపం దేవతలకు సైతం ఈ రూపము దర్శింప కోరుతున్నారు.
53. వేదాల వలన కాని, యజ్ఞాలవలన కాని, దానాల వలన కాని ఈ రూపాన్ని చూడలేవు.
54. కాని కేవలం అపరిమితమైన భక్తితో ఈ విశ్వరూప దర్శనం అయిన పిదప మోక్షం కలుగుతున్నది.
55. ఎవరు నన్నే లక్ష్యంగా పెట్టుకొని వారి కర్మలు అన్ని నాకు అర్పించి ఆశలు లేకుండా పరమ భక్తితో ఉన్నవారు మాత్రం నన్ను పొందుతున్నాడు.

# 12. భక్తి యోగం

**అర్జునుడు :**

1. నీ రూపాన్ని భక్తితో పూజించే వారు గొప్పవాళ్ళా? లేక నీ పరబ్రహ్మ స్వరూపాన్ని పూజించేవారు గొప్పవాళ్ళా?

**భగవంతుడు :**

2. ఎవరు నా రూపాన్ని నిరంతరం ఏకాగ్రత భక్తితో, ప్రేమతో ఆరాధిస్తారో వారు శ్రేష్ఠులు అని నా అభిప్రాయం.

3-4 ఎవరు అయితే, నా పరబ్రహ్మ స్వరూపాన్ని ఆది, మధ్యము, అంతము లేని మనస్సుకు బుద్ధికి, ఇంద్రియాలకు అందనిది, వారు సకల ప్రాణులకు హితము చేయుచున్న వారు నన్నే పొందుతున్నారు.

5. నా పరబ్రహ్మ స్వరూపాన్ని చింతన చేయడం కొంచెం సాధన శ్రమతో కూడినది. శరీరాలకు అందనిది కనుక అది కష్టముగా పొందు తున్నారు.

6-7 కాని ఎవరు నా పరబ్రహ్మ స్వరూపాన్ని లక్ష్యముగా పెట్టుకొని ఏకాగ్రంగా నన్ను దర్శించు వారిని నేను చావు పుట్టుకల చక్రం నుండి తొలగించి నాలో ఐక్యం అవుచున్నారు.

8. నీ మనస్సును, నీ బుద్ధిని నాయందు నిలుపుము, సందేహం లేదు నీవు నన్ను చేరుకోవడంలో

9. నీ మనస్సు నా యందు నిలపలేక ఉంటే ధ్యాన సాధన ఆచరించు.

10. మనస్సు ధ్యానం కుదరడం లేదు అంటే నా కొరకు కర్మలు ఆచరించు. కర్మల వలన కూడా నన్ను పొందగలవు.

11. నా కొరకు కర్మలు చేయలేక పోయిన నీవు చేసిన కర్మలు నాకు సమర్పించు.

12. జ్ఞానము, జ్ఞానము కంటే ధ్యానం, ధ్యానం కంటే కర్మఫల త్యాగము శ్రేష్ఠమైనది. త్యాగము చేత చక్కగా పరమశాంతి లభించుచున్నది.

13-14 ఎవరు అయితే ప్రాణుల అంతట యందు స్నేహ సమాభావము కలిగి, సుఖ దుఃఖాలకి సమాన భావము కలిగి శరీర ఇంద్రియాలను, స్వాధీనములో ఉంచుకొని, మనస్సు బుద్ధిని నా పైన కలిగిన వారిని నేను ఇష్టపడుతున్నాను.

15. ఎవరికి ఆందోళన కలిగించని వాడు, తను ఆందోళన పడని వాడు, నాకు అత్యంత ప్రీతిపాత్రుడు.

16. ఆశలు లేనివాడు, శరీర ఇంద్రియాలను శుభ్రముగా ఉంచువాడు, దుఃఖానికి చలింపనివాడు, సమస్త కర్మలను నాకు అర్పించువాడు నాకు ప్రియుడు.

17. ఇంద్రియ సుఖాల పైన ఇష్టం లేని వాడు, కర్మ ఫలాన్ని త్యాగించు వాడు, ద్వేష భావము లేనివాడు నాకు ప్రీతిపాత్రుడు.

18-19 శత్రువులయందు, మిత్రుల యందు, సుఖ దుఃఖాలు యందు, మానము అవమానము యందు సమానభావము కలిగి ప్రశాంతుడై, ఆశలు లేనివాడు నాకు ప్రీతి పాత్రుడు.

20. నన్నే లక్ష్యముగా భావించి ఈ అమృత స్వరూపియైన ఉపదేశాలను ప్రధానంగా స్వీకరించినవారు నాకు అత్యంతము ప్రీతి పాత్రులు.

# 13. క్షేత్రం - క్షేత్రజ్ఞుడు విభాగము

**అర్జునుడు :**

1. కృష్ణా, ప్రకృతి - మానవుడు, క్షేత్రం - క్షేత్రజ్ఞుడు, జ్ఞానాన్ని నాకు తెలియజేయండి.

**భగవంతుడు :**

2. ఈ శరీరాన్ని క్షేత్రము అని అనును. శరీరము నుండి తాను వేరు అని తెలుసుకున్నవాడు జ్ఞాని.
3. అన్ని క్షేత్రాలలో ఉన్న క్షేత్రజ్ఞుడను నేనే, క్షేత్రం, క్షేత్రజ్ఞుడను తెలుసుకోవడం జ్ఞానం.
4. క్షేత్రం అనగానేమి ? క్షేత్రజ్ఞుడు అనగానేమి ? క్షేత్రంలో క్షేత్రజ్ఞుడు ఎలా ఉన్నాడో నీకు చెప్తాను.
5. ఎంతో మంది ఋషులు వేరు వేరు వేదములు, వివిధ విధాలుగా వారి అభిప్రాయాలు చెప్పారు.

6-12 క్షేత్రము అయిదు భూతాలు అయిన నీరు, నిప్పు, గాలి, రామి, ఆకాశంతో మూడు మహా భూతాలు అయిన మనస్సు, బుద్ధి, అహంకారంతో ఏర్పడింది. క్షేత్రములో ఆశలు, సుఖము, దుఃఖము, జ్ఞానము వుండును. ఎవరు గర్వము లేకుండా, అహింస, శాంతంగా, క్షమాభావము, వారి మనోనిగ్రహం కోసం గురువుని సేవించి, ఇంద్రియ నిగ్రహము, జనన, మరణ, ముసలితనము, రోగాలు. భార్య, పుత్రులు, ఇల్లు, సంపదలకు ఆసక్తి లేని ఏకాంత ప్రదేశంలో నన్ను ధ్యానించి. ఏ కాలము నందైనా ఒకే భావము కలిగి ఉండటం. ఆధ్యాత్మిక జ్ఞానము వీరికి ఇదే జ్ఞానము అని ఇతరులవి అజ్ఞానము.

13. అతనిని అతను తెలుసుకోవడం వలన మానవుడు. పరబ్రహ్మ ఆది అంతం లేని జ్ఞానాన్ని నీకు చెప్పుచున్నాను.

14-15 పరబ్రహ్మ ప్రతి ఒక్కరి చేతులలో, పాదాలలో, కన్నులలో, చెవులలో, శిరస్సులో విశ్వము అంతటా ఉన్నాడు, అతను లేకుండా ఇంద్రియాలు కూడా పని చేయవు. అలాంటి ఆధారం పరబ్రహ్మయే. అతను గుణాతీతుడు.

16. అతి దగ్గర ఉన్నది అతనే, అతి దూరంగా ఉన్నది అతనే. అతి సూక్ష్మ రూపుడు, అతి బ్రహ్మ స్వరూపుడు, అతను కదలడు అంతటిని కదుపుతాడు.
17. వేరు చేయడానికి వీలుకాని ఒకే పరిపూర్ణమైన స్వరూపుడు. సమస్త జగత్తు ఆధారంగా ఉన్నాడు. సృష్టించి, పోషించి, లయం చేసేది అతనే
18. ఆ పరబ్రహ్మ అన్ని జ్యోతులకు ఆయనే జ్యోతి జ్ఞానము యొక్క లక్ష్య జ్ఞానము అతనే
19. నీకు క్షేత్రము, క్షేత్రజ్ఞుడు గురించి అతను అందరిలో ఎలా నివసిస్తున్నాడు. దీనిని తెలుసుకున్న నా భక్తుడు. నన్ను చేరుటకు అర్హుడు.
20. ప్రకృతి, మానవుడు ఈ రెండూ అనాది కాలం నుండి ఉన్నవి. ప్రకృతి నుంచి గుణాలు ఉత్పత్తి అవుతున్నాయి.
21. ప్రకృతి వలన మానవుడికి సుఖం, దుఃఖం కలుగుతున్నాయి. అన్ని కర్మలకు ప్రకృతి కారణం.
22. ప్రకృతి వలన మానవుడు ఉత్పత్తి జరుగుతున్నది. ప్రకృతి గుణాలను తను అనుభవించుచు అతనిని మంచివైపుగాను, దుర్మార్గం వైపు గాను తీసుకుపోతున్నవి.
23. పరమాత్మ ఈ దేహము నందు ఆత్మ రూపంగా సాక్షిగా, పోషించు వాడిగా, ఆనందించువాడిగా ఉన్నాడు.
24. ఈ విధంగా ఉన్న ప్రకృతి స్వరూప గుణాలకు అతీతంగా ఉన్న పరమాత్మను తెలుసుకున్నప్పుడు జన్మించాల్సిన అవసరం లేదు.
25. కొందరు ధ్యానం ద్వారా తనను తాను తెలుసుకుంటారు. కొందరు కర్మయోగం ద్వారా.
26. మరి కొందరు తెలియని వారు గురువుల దగ్గర నేర్చుకొని సాధన చేసి మృత్యువును దాటుతున్నారు.
27. అర్జునా సమస్త ప్రాణులకు మోక్షము క్షేత్రజ్ఞానము వలనే కలుగుతున్నది.
28-29 చరాచర ప్రాణుల హృదయాలలో సమానముగా ఉన్న నాశనం లేని పరమాత్మను ఎవరు చూడగలరో పరమాత్మను తనలోను ఇతరులలోను చూడువారు. ఉత్తమ పదవిని పొందుతున్నారు.

30-31 వారు ప్రకృతి గుణాల ద్వారా కదులుతున్నారు. అని గమనించి తాను ఆత్మని చూడువాడు. ప్రాణులన్ని ఒకే పరబ్రహ్మ నుంచి వచ్చాయి అని తెలుసుకున్నవాడే ఆ పరబ్రహ్మను చేరుతున్నాడు.

32-33 ఆ ఆది అంతము లేని పరబ్రహ్మ శరీరము నందు శరీర కర్మలకు అంటబడడు. అలాగే ఆకాశములో సమస్త జగత్తు ఎలా అంటకుండా ఉ ందో అలాగే శరీరములో పరమాత్మ ఉన్నాడు.

34-35 సూర్యుడు ఈ జగత్తుకు ఎలా వెలుగును ప్రకాశింపచేస్తాడో అట్లా క్షేత్రజ్ఞుడు క్షేత్రాన్ని ప్రకాశింప చేస్తున్నాడు. ఈ విధముగా క్షేత్రం – క్షేత్రజ్ఞుడు యొక్క జ్ఞానాన్ని తెలుసుకొన్న మహాత్ములు మోక్షాన్ని పొందుతున్నారు.

# 14. గుణాలు మూడు విభాగాలు

**భగవంతుడు :**

1. జ్ఞానములలో అతి ఉన్నతి అయిన పరమ జ్ఞానాన్ని మరల నీకు తిరిగి తెలుపుతున్నాను. ఇది తెలుసుకొని ఋషులు యోగులు పరమ స్థితిని పొందారు.
2. పరమ జ్ఞానమును తెలుసుకొన్నవారు. వారు జన్మించరు, ప్రళయ కాలంలో భయపడరు.
3. నా స్వచ్ఛ స్వరూపము అయిన ప్రకృతి సర్వ ప్రాణులకు జన్మ స్థానము. బీజమును దీని యందు ఉంచెను, దాని వలన సర్వ ప్రాణుల ఉత్పత్తి కలుగుతున్నది.
4. సర్వ ప్రాణులకు ప్రకృతి తల్లి వంటిది! నేను జీజమును స్థాపించు తండ్రిని.
5. ప్రకృతి నుంచి ఉత్పన్నమైన మూడు సత్త్వం, రజో, తామస గుణాలు శరీరంలో ఆత్మని బంధించుచున్నవి.
6. **సత్త్వ గుణం :** స్వచ్ఛంగా, బాధ రహితముగా, సుఖంతోను, ఆనందంతోను బంధించుచున్నది.
7. **రజో గుణం :** శరీరాన్ని, ఆత్మని కర్మ ఫలాల చేత, ఆశలు చేత బంధించుచున్నది.
8. **తామస గుణం :** అజ్ఞానము, నిద్ర చేత కలుగును.
9. సత్త్వ గుణము చేత ఆనందం<br>రజొ గుణము చేత కర్మఫలం<br>తమో గుణము చేత అజ్ఞానము కలుగుతున్నవి.
10. కొన్నిసార్లు సత్త్వ గుణము జయించును, తామస గుణం కొన్నిసార్లు జయించను. కొన్నిసార్లు రజో గుణం జయించును.
11. సత్వ గుణము జయించినపుడు చైతన్యము కలుగును.

12 రజొ గుణము జయించినపుడు ఆశలు, కర్మఫలాలు ఆశించును.

13. తమో గుణము జయించినపుడు అజ్ఞానము, ప్రమాదాలు, గందరగోళం కలుగును.
14. సత్త్వ గుణంలో మరణించినచో అతను స్వర్గ లోకాలు పొందుతాడు.
15. రజో గుణంలో మరణించినచో అతను మానవులలో జన్మిస్తాడు.<br>తమో గుణంలో మరణించినచో అతడు పశు పక్షి, కీటకాలలో జన్మిస్తాడు.

16. సాత్విక ఫలముగా ఆనందం, రజో గుణం ఫలముగా దుఃఖము, తమో గుణం ఫలముగా అజ్ఞానము.
17. జ్ఞానము వలన సత్యము, ఆశలు వలన రజో గుణం, అజ్ఞానము వలన తమో గుణం వస్తున్నది.
18. సత్వ గుణం వారు స్వర్గ లోకానికి పోవుతున్నారు. రజో గుణం వారు మళ్ళీ పుడుతున్నారు. తమోగుణం వారు పాతాళ లోకానికి పోవుతున్నారు.
19. జ్ఞాని గుణముల యందు పని చేస్తున్న కర్మలను గమనించిన గుణాలకి అతీతంగా తన ఆత్మను తెలుసుకొని నాతో ఒకటి అవుతున్నాడు.
20. శరీర గుణాలకు అతీతంగా ఉన్న ఆత్మను చూడువారు జనన మరణ చక్రము నుండి విముక్తుడు అయి మోక్షమును పొందుతున్నారు.

**అర్జునుడు :**

21. కృష్ణా, గుణాలకు అతీతంగా ఉన్న వారి లక్షణములు ఏవి ? ఎలా ప్రవర్తిస్తారు? ఎలా మూడు గుణాలను అతిక్రమిస్తారు.

**భగవంతుడు :**

22. వారు సత్త్వ, రజో, తామస గుణాలకు చలింపరు. ఈ గుణాలని ద్వేషింపరు, ఆశించరు.
23. గుణములే గుణముల యందు ప్రవర్తించుకొని వాటి యందు ఏకీభావముతో ఉంంపడు.
24. నిరంతరము స్థితుడై ఉండెను. సుఖానికి దుఃఖానికి, గౌరవానికి అగౌరవానికి, రాయికి బంగారానికి సమానభావం ఉండును.
25. పొగడ్తకి, నిందకి, స్నేహితుల యందు శత్రువుల యందు, ఒకే భావములో ఆశలు, కర్మఫలాలను వదిలిన వారిని గుణాతీతులు అంటారు.
26. నిర్మలమైన భక్తి మార్గం చేతనే వారు గుణాలకు అతీతంగా అయిన వాడు పరబ్రహ్మ స్వరూపాన్ని పొందుతున్నాడు.
27. అట్టివారికి పరబ్రహ్మ చావులేనటువంటి, మార్చలేనటువంటి నేను, వారికి అండగా మద్దతుగాహొఉన్నాను.

# 15. ఉత్తమ ప్రాప్తి

**భగవంతుడు :**

1. అశ్వత్థ వృక్షము వేర్లు పైకి కొమ్మలు కిందకి తల్లకిందులుగా తాను శరీరమని ఆత్మ కాదు అని ఆలోచిస్తారు. ఈ వృక్షము మూలాన్ని తెలుసుకున్నవారు వేదాల సారమును తెలిసినవారు.
2. ఈ వృక్షము మూడు గుణాల చేత ఉత్పత్తి చెందుతున్నది. ఈ శాఖములు, చిగుళ్ళు అనే ఆశలు అంతటా వ్యాపించి ఉన్నవి. చిగుళ్ళు, ఊడలు కిందకి వ్యాపించి కర్మతో బంధించుచున్నవి.

3-4. ఇది ఆది అంతము లేనిది. ఇలాంటి వృక్షము భూమి పైన లేదు. కనుక ఈ వృక్షమును వైర్యాగము అనే ఖడ్గముతో ఖండించు. ఎక్కడి నుంచి అయితే వృక్షము మళ్ళీ పెరగదో నీవు అలా వైరాగ్యములో శరీర మమకారాన్ని ఖండించు.

5. గౌరవం, స్వార్థము, ఆశలు, పరమాత్మ స్వరూపాన్ని నిత్యము ధ్యాస సుఖ దుః ఖాల నుండి విముక్తులు అయి పరమాత్మను పొందు తున్నారు.
6. పరమాత్మను సూర్యుడు గాని, చంద్రుడు గాని, అగ్ని కాని ప్రకాశింప చేయలేదు. అట్టి పరమాత్ముని ప్రవేశిస్తున్నారు.
7. ప్రతి శరీరము నందు ఉన్న ఆత్మ నా అంశ. అది మనస్సు, ఇంద్రియాలను ప్రకృతి చేత ఆకర్షింపబడుతున్నది.
8. వాయువు వాసనను ఎలా అయితే ఒక చోట నుండి మరొక చోటుకు తీసుకొని వెళ్ళునో, అలా ఆత్మ ఒక శరీరము నుండి మంచి చెడులను మరొక శరీరమునకు తీసుకొనుపోవుచున్నది.
9. ఆత్మ, మనస్సు, కళ్ళు, చెవులు, ముక్కు, నాలుక, స్పర్శ విషయాలను అనుభవించుచున్నది.
10. ఆత్మ శరీరంలో ఉన్నప్పుడు మూడు గుణాల చేత విషయ భోగాలను అనుభవించుచున్న అజ్ఞానులు తెలుసుకోలేకున్నారు. కాని జ్ఞాన నేత్రము కలవారు తెలుసుకొని ఉన్నారు.
11. పాపరహితులు ప్రయత్న పూర్వంగా ఈ ఆత్మను చూడగలరు! పాపరహితము కాని వారు ఆత్మను అజ్ఞానులు తెలుసుకోలేకున్నారు.

12. జగత్తుని ప్రకాశింప చేసే సూర్యుని తేజస్సు, చంద్రుని తేజస్సు, అగ్ని తేజస్సు నా తేజస్సు అని తెలుసుకో.

13. నా శక్తి ద్వారా భూమి యందు ప్రవేశించి సమస్త ప్రాణులను పోషించు చున్నాను. రసస్వరూప చంద్రుడినై సమస్త మొక్కలను పెంచుతున్నాడు.

14. సమస్త ప్రాణుల యందు శ్వాసగా, వారి శరీరములో ఆహారము జీర్ణము చేయు అగ్నిగా ఉన్నాను.

15. అన్ని ప్రాణుల హృదయాలలో ఆత్మ స్వరూపుడను నేనే, నా నుండి వారికి జ్ఞాపకం, మరుపు కలుగుచున్నవి. వేదాల లక్ష్యాన్ని నేనే, వాటి జ్ఞానాన్ని నేనే.

16. ఈ లోకము నందు నాశనము అయ్యేవారు, నాశనము కాని వారు ఇద్దరు. ఉన్నారు. శరీరము నశించేది, ఆత్మ నాశనము లేనిది.

17. ఇవి కాక ఉత్తమ పురుషుడు ఉన్నాడు. అతడు జగత్తులో ప్రవేశించి అందరిని పోషించుచున్నాడు.

18. నేనే, ఆ పరమ పురుషుడును, వేదాలలో చెప్పబడిన ఉత్తముడిని నేనే.

19. ఈ విధంగా జ్ఞానము కలవారు, వారి జ్ఞానానికి కారణం అయిన ఉత్తముడిని తెలుసుకొని నిరంతరం భజించుచున్నారు.

20. అర్జునా, తొలి లోతైన నిజాన్ని నీకు ఈ విధముగా తెలిపితిని. ఎవరు ఇట్లు జ్ఞానాన్ని తెలుసుకున్నారో, వారు ఏమి తెలుసుకోవాలను కుంటున్నారో అది తెలుసుకున్నట్లే.

# 16. దైవ సంపదలు - అసుర సంపదలు విభాగం

**భగవంతుడు :**

1-3. నిర్భయత్వము, ఇంద్రియ నిగ్రహము, ఆధ్యాత్మిక చింతన, ధ్యానం, ఇతరులు కొరకు పనిచేయుట, అహింస, సత్యము, త్యాగము, దయ, తేజస్సు, క్షమ, ధైర్యము, శుద్ధి ఎవరి యందు శత్రుభావము లేకుండుట ఇవి దైవ సంపద కలిగినవి.

4. కపటము, అభిమానము, క్రోధము, పౌరుషం, అజ్ఞానము అసుర సంపద కలిగినవి.

5. దైవ సంపదలు ముక్తిని కలిగించును, అసుర సంపదలు బంధనాన్ని కలుగచేయును, నీవు దైవ సంపదలలో పుట్టావు కనుక శోకింపకు.

6. ఈ లోకములో మానవులు రెండు విధాలుగా వుంటారు. దైవ సంపద కలవారు, మరొకరు అసుర సంపద కలవారు. దైవ సంపద గురించి చెప్పాను. ఇప్పుడు అసుర సంపద గురించి వినుము.

7. అసుర సంపద కలవారు, ప్రకృతి గుణాలు తెలియక వారి ప్రవర్తన గాని, సంభాషణ కాని మంచిగా ఉండవు వారికి దైవ సంపద పైన అవగాహన లేదు.

8. ఈ జగత్తుకి ఆధారం అయినది ఏది లేదు, భగవంతుడు లేడు, కామ ప్రేరణతోనే జీవులు పుడుతున్నవి అని, కనుక జగత్తుకి కామప్రేరణ తప్పితే ఏదీ లేదు అని చెప్పును.

9. ఆత్మ గురించి తెలియదు. వారు అజ్ఞానులు, వారి శక్తిని ప్రపంచ వినాశనానికి మాత్రం వినియోగించుచున్నారు. అపకారము చేయువారు.

10. స్వార్థము, గర్వము, కోపము ఈ అసుర లక్షణాలు కలవారు తమ కోరికలను ఏదో విధముగా తీర్చుకుంటున్నారు. వారు వినాశనాన్ని పొందుతున్నారు.

11. చనిపోవు వరకు వారు ఇలా ఆలోచించుతారు. ఇంద్రియ సుఖాలే నిజమైన ఆనందాలు అని అనుభవించుచున్నారు.

12. వారు కోరికలతో ఎల్లప్పుడు బాధపడుతున్నారు. అన్యాయ మార్గం ద్వారా కోరికలను తీర్చుకుంటారు.

13. ఇప్పటికే నా దగ్గర ఎంతో ధనము ఉన్నది. ఇంకా ముందు ఎంతో సంపాదించగలను.

14. నేను నా శత్రువులను వధించాను. ఇతర శత్రువులను కూడా వధించగలను. సమస్త సుఖ భోగాలను నేను అనుభవించుచున్నాను. నేను బలవంతుడను.

15. నేను ధనవంతుడను. నాతో సమానముగా ఎవరు లేరు. యజ్ఞాలు, దానాలు, చేయగలను ఇలా అజ్ఞానములో ఇదే జ్ఞానము అనుకుంటారు.

16. ఇలా అజ్ఞానానికి గురి అయి అసురులు ఇంద్రియ భోగాలకు ఆసక్తి కలిగి నరకము నందు పడిపోవుచున్నారు.

17. వారు తమకు తామే గొప్ప అని భావించును. అహంకారములో యజ్ఞాలను ఆచరించుచున్నారు.

18. బలము, కామము, క్రోధము, ఇతరులను నిందించుట. తమ శరీరంలో, ఇతర శరీరంలో ఉన్న ఆత్మ స్వరూపుడు అయినా పరమాత్మను ద్వేషించుచున్నారు.

19. ఇలా ఇతరులను ద్వేషించే పాపులు, క్రూరులై మాటిమాటికి అసుర స్వభావాల ప్రాంతములో పడుతున్నారు.

20. అసురుల భావాలకు చెందిన వారు నన్ను పొందక ప్రతి లోను అంతకంటే హీనముగా నరకమును పొందుతున్నారు.

21. **त्रिविधँ नरकस्येदं द्वारं नाशनमात्मनः।**
**कामः क्रोधस्यथा लोभस्तस्मादेतत्त्रयं त्यजेत् ॥ 16.21**
**త్రివిధం నరకస్యేదం ద్వారం నాశనమాత్మనః ।**
**కామః క్రోధస్తథా లోభస్తస్మాదేతత్త్రయం త్యజేత్ ॥ 16.21**
ఆశలు, క్రోధము, కామం ఈ మూడు నరకానికి ద్వారాలు, ఇవి శరీరానికి బంధనాన్ని కలుగచేయుచున్నవి. ఈ మూడింటిని వదులుము.

22. ఎవరు ఈ మూడు ద్వారాల నుండి బయట పడతారో వారు శాంతిని పొంది పరమగతిని పొందుతున్నారు.

23. వీటికి బానిస అయిన వారు వారి లక్ష్యాన్ని పొందలేకున్నారు. శాంతిని ఆనందాన్ని కూడా పొందడం లేదు.

24. కనుక దైవ సంపదలు, అసుర సంపదలు తెలుసుకొని నీ కర్మలను ఆచరించి పరమగతిని పొందుము.

# 17. శ్రద్ధలు మూడు విభాగాలు

**అర్జునుడు :**

1. కృష్ణా! మీరు చెప్పిన దైవ సంపదలను వదిలి కొందరు పూజలు, యజ్ఞాలు వారికి నచ్చిన రీతిలో చేస్తున్నారు. వారిది సాత్విక గుణమా? రజో గుణమా? తమో గుణమా?

**భగవంతుడు :**

2. త్రిగుణముతో ఏర్పడి ప్రాణి సాత్వీకము, రాజో గుణము, తామస గుణముగా ఉండును. వీటి గురించి వినుము.
3. సర్వ ప్రాణులకు శ్రద్ధ ఉండును. వాని జీవన విధానాన్ని బట్టి వారికి శ్రద్ధ కలుగును.
4. వారిలో సాత్వికులు దేవతల గుణాలను, రాజసులు రాక్షసుల గుణాలను, తామసలు భూత గుణాలను పూజించుచున్నారు.
5. అహంకారము, కోరికలు, ఆసక్తి కలవారు, ఇతరులని బాధించు వారు.
6. అంతేకాక శరీరాలను శరీరాలయందు ఉన్న పరమాత్మ అయిన నన్ను బాధించువారు అసుర భావాలు కలవారు అని తెలుసుకో.
7. వారి శ్రద్ధని బట్టి వారికి మూడు విధాలైన ఆహారము, యజ్ఞాలు, దానాలు ఆశ్రయించి ఉండును.
8. ఆయువు, బుద్ధి, ఆరోగ్యము, సుఖము, అభివృద్ధి, బలము కలిగిన ఆహారాలు సాత్వికులు ఎక్కువగా ఇష్టపడతారు.
9. చేదు, పులుపు, ఉప్పు, కారం, వేడివి, దాహము, కల్గించునవి రాజకులు ఎక్కువుగా ఇష్టపడతారు.
10. రసహీనము, సరిగ్గా ఉడకనివి, చెడు వాసన, రుచి లేనివి, తామసికులు ఎక్కువగా ఇష్టపడతారు.
11. ప్రతిఫలం ఆశించకుండా వారి దానాలు ఆచరించు వారు సాత్వికులు.
12. ప్రతిఫలం ఆశించి, వారి గొప్పతనం కోసం దానాలు ఆచరించువారు రాజశికులు.

13. ఎటువంటి ప్రేమ లేకుండా భోజనం, దానాలు ఆచరించువారు తామశికులు.
14. దేవతలను, బ్రాహ్మణులను, గురువులను, జ్ఞానులను, సేవించు అనునవి శరీరానికి తపస్సులులాంటివి.
15. కోపము కలిగించనవి, ప్రియమైనవి, శాంతిని కలిగించేవి – ఇలాంటివి మాటలకు తపస్సులు లాంటివి.
16. శాంతి, మనోనిగ్రహం, సభ్యత – ఇలాంటివి మనస్సుకి తపస్సులు లాంటివి.
17. ఈ మూడు రకాల తపస్సులని ప్రతిఫలం ఆశించకుండా శ్రద్ధలతో ఆచరించువాడే సాత్విక తపస్సు అని అంటారు.
18. ఇతరుల నుండి సత్కారము, గౌరవము, పూజలు, ఫలాన్ని ఆశించే వారు రాజశికులు.
19. ఇతరులకు బాధను, కీడును కలిగించేవి వారిని తామసులు అంటారు.
20. దానము చేయుట నా కర్తవ్యము, ప్రతిఫలం ఆశించక సరి అయిన సమయంలో సరి అయిన వ్యక్తికి భావించువారు సాత్వికులు అంటారు.
21. దానాలు ప్రతిఫలం ఆసిస్తూ, దానాలు చేసేవారు రాజశికులు.
22. గౌరవం ఏమీ లేకుండా, సరి అయిన సమయం లేకుండా సరి అయిన మనిషికి కాకుండా దానాలు చేయు వారు తామసులు.
23. ఓమ్, తత్, సత్ మూడు పేర్లు పరబ్రహ్మము చూపుతున్నాయి. పరబ్రహ్మ నుండే జగత్తులో వేదాలు, యజ్ఞాలు, దానాలు నిర్మింపబడుతున్నాయి.
24. వేదాలు ఆచరించి దానాలు చేయువారు ఓమ్ అని పలికి ప్రారంభించండి.
25. మోక్ష కాంక్ష కలిగి దానాలు చేయువారు తత్ అని పలికి ప్రారంభించండి
26. సత్ అను పరమాత్మను, శ్రేష్ఠుడు అని తలంచి, మంచి కార్యాలు సత్ అని పలికి ప్రారంభించండి.
27. యజ్ఞ, దాన, తపస్సు మంచి భావముతో చేసే వారిని సత్ అని అంటారు.
28. యజ్ఞ, దాన, తపస్సు మంచి భావము లేకుండా చేసేవారు అసత్ అని అంటారు. దీని వలన ఆ జన్మలో కాని వచ్చే జన్మలో కాని ఉపయోగం లేదు.

# 18. సన్యాసము - మోక్షము

**అర్జునుడు :**

1. కృష్ణా! సన్యాసము అనగా నేమి? త్యాగము అనగా నేమి?

**భగవంతుడు :**

2. ఆశలు లేని కర్మలను ఆచరించు వారు సన్యాసము అని, కర్మఫలాలను త్యాగము చేసే వారు త్యాగము అని అంటున్నారు.
3. కొందరు అన్ని కర్మలను త్యాగము చేయాలని అంటారు. మరి కొందరు కర్మ ఫలాలను త్యాగం చేయాలి అని అంటారు.
4. మూడు రకాలుగా ఉన్న త్యాగ్యాలను నేను నీకు చెపుతున్నాను. సాత్వికము, రాజశికము, తామశికము, త్యాగాలు.
5. దానాలు, యజ్ఞాలు, తపస్సు ఇవి విడువ వలసినవి కావు.
6. కాని అర్జునా, ప్రతిఫలం ఆశించకుండా వాటిని ఆచరించిన వారు ఉత్తములు అని నా అభిప్రాయం.
7. వారు చేయాల్సిన కర్మలను వదిలేవారు తామసులు,
8. వారు చేసిన కర్మలు ఇతరులని శారీరకంగా బాధపెట్టేవారు రాజశికులు
9. వారు చేసిన కర్మ ఫలాన్ని కూడా త్యాగించే వారు సాత్వికులు అని అంటున్నారు.
10. కర్మఫలాన్ని ద్వేషించేవారు, ఆశ చూపని వారు, బుద్ధిమంతులు అయినవారు నిజమైన త్యాగి.
11. ప్రతి కర్మలను సంపూర్ణంగా త్యాగించటం సాధ్యం కాదు, కర్మఫలాలను త్యాగించు వాడే నిజమైన త్యాగి.
12. కర్మ ఫలాలను త్యాగం చేయని వాడు, మంచి - చెడు గల ఫలితములను అతను మరణం తరువాత వాటిని తప్పక అనుభవించుచున్నాడు. కర్మ ఫలాన్ని త్యాగం చేసిన వారికి కర్మ అంటుకోదు.
13. అర్జునా! ఆలకించు, అన్ని కర్మలకు కారణములు గలవు.
14. శరీరము, స్వార్థము, కర్మ, దైవము, ఇంద్రియములు.
15. మానవుడు చేసే ప్రతి కర్మలో ఈ ఐదు వలనే ఉన్నవి. అవి మంచి చెడు పనులను చేస్తున్నవి.

16. ఏ మానవుడు నేనే చేస్తున్నాను ఇవి అని అనుకుంటున్నారో ఈ ఐదు గమనించలేదో అతను జ్ఞాని కాలేడు.
17. ఎవరు నేను చేయడం లేదు అని అనుకుంటారో వారు నిజానికి అన్ని ప్రాణులను న్యాయం కోసం హతమార్చిన ఎలాంటి కర్మలో బంధింపబడడు.
18. జ్ఞానము, ఏమి తెలుసుకోవాలో, తెలుసుకున్నవారు నిజానికి ఈ ముగ్గరే కర్మలను ఆచరిస్తున్నారు.
19. నిజానికి ప్రకృతి మూడు గుణాల చేత ప్రాణులకి మూడు శ్రద్ధలు వచ్చుచున్నవి. చెపుతున్నాను ఆలకించు.
20. సాత్వికులు ఒకే పరబ్రహ్మ ప్రాణులలో వేరు వేరుగా నివసిస్తున్నారని తెలుసుకున్నవారి జ్ఞానము, సాత్విక జ్ఞానము.
21. సమస్త ప్రాణులు వేరు వేరు అని భావించువారి జ్ఞానము రాజశిక జ్ఞానము.
22. శరీరము పైన ఆసక్తితో వాస్తవాన్ని గ్రహించక అజ్ఞానంలో ఉన్నవారి జ్ఞానము తామశిక జ్ఞానము.
23. కర్మఫలాలను ఆశింపక తన కోసం కాక ఇతరుల కోసం పని చేయువారు సాత్వికులు.
24. ఇంద్రియ సుఖాలకు బానిస అయి, అసూయలో కర్మఫలాలను ఆశించి పని చేయువారు రాజశికులు.
25. ఇతరులకు హాని చేస్తూ, హింస, అజ్ఞానంలో ఉండేవారు తామశికులు.
26. **సాత్వికుడు :** కర్మలు అహంకారం లేకుండా, స్వార్థ బుద్ధి లేకుండా ధైర్యముతో విజయానికి పరాజయానికి ఒకేలా ఉంటాడు.
27. **రాజశికుడు :** కర్మఫలాల యందు ఆసక్తి, ఆశలు, ఇతరులను కట్టి పెట్టే స్వభావము, అపవిత్రుడు, విజయానికి పరాజయానికి శోకిస్తాడు.
28. **తామశికుడు :** మూర్ఖుడు, సోమరి, బాధపడుతూ ఇతరులను బాధపెడుతూ ఉంటారు. అసభ్యకం, నిజాయితీ లేనివాడు.
29. అర్జునా! మూడు విధాలుగా ఉన్న గుణ జ్ఞానాన్ని వినుము.
30. కర్తవ్యము – ఆకర్తవ్యము, భయము – అభయము, బంధనము – మోక్షమును యదార్థంగా తెలుసుకొనువారు సాత్వికులు.

31. సందేహాలతో ఏమి చేయాలి? ఏమి చేయకూడదు? ఏది న్యాయం? ఏది అన్యాయం? అని ఆలోచనలో ఉన్నవారు రాజశికులు.

32. తమోగుణం కలవారు వారి జ్ఞానము అంధకారంలో ఉండును. న్యాయాన్ని అన్యాయమని, అన్యాయాన్ని న్యాయమని మాట్లాడును.

33. **సాత్వికులు :** ధ్యానయోగం, ఇంద్రియం మీద అధికారం, మనస్సు, బుద్ధి ఆధీనంలో ఉంచుకొని ఉంటారు.

34. **రాజశికులు :** ఆశలు, కర్మఫలాలు, గౌరవం, సుఖాలను ధరించి ఉంటారు.

35. **తామసులు :** నిద్ర, భయము, శోకము, అజ్ఞానము వీటిని ధరించి ఉంటారు.

36. అర్జునా ఇప్పుడు మూడు విధాలుగా ఉన్న సుఖాలు కలుగును వారి ప్రయత్నం వలన దుఃఖాలు తొలగును.

37. **సాత్విక :** సుఖము ప్రారంభంలో విషంగా ఉన్నా అంతంలో ఇది అమృతంగా మారుతున్నది. ఇలాంటి సుఖము, దుఃఖములను అతిక్రమించును.

38. **రాజశిక :** సుఖము ప్రారంభంలో అమృతంగా ఉండి అంతంలో విషంగా మారుతుంది.

39. **తామశిక :** సుఖము, నిద్ర, సోమరితనం, సుఖాలు ప్రారంభంలోను, అంతంలోను విషముగానే ఉన్నవి, పరమ సుఖాన్ని పొందలేకున్నారు.

40. దేవతలయందు కాని, భూమి ప్రాణుల యందు కాని ఈ మూడు గుణాలు లేకుండా ఏ ప్రాణి లేదు.

41. బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్ర వారి కర్మలు వారి స్వభావము ఈ గుణాలు బట్టి వచ్చుచున్నవి.

42. బ్రహ్మణులు – కర్మలు ధర్మాన్ని పాటించుట, క్షమ, ఇంద్రియ నిగ్రహం, శాంతి, జ్ఞానము, స్వచ్ఛ హృదయాన్ని కలిగి ఉంటారు.

43. క్షత్రియులు – శౌర్యము, తేజస్సు, ధైర్యము, ధర్మపాలన, బలము, యుద్ధమున వెన్ను చూపకుండా ఉండుట, దానములు క్షత్రియ గుణాలు.

44. వైశ్యులు – వ్యవసాయము, గోరక్ష, సత్యభాష, శూద్రులు – అన్ని భాగాల వారిని సేవించుట.

45. తనదైన కర్మలను అనుసరించడం వలన మనిషి పరమగతిని పొందుతున్నాడు. ఎలాగో నీకు తెలుపుతున్నాను.

46. తన కర్మను అనుసరిస్తూ, సమస్త ప్రాణుల హృదయాలలో ఉన్న పరమాత్మను సేవించి పూజించడం వలన మానవుడు పరబ్రహ్మను పొందుతున్నాడు.

47. ఇతరుల కర్మలను ఆచరించుట కంటే తన కర్మలను ఆచరించుట శ్రేష్ఠము. సమాన భావమును ఆచరించు వారి కర్మలలో పాపాలు ఉండవు.

48. ఎవరు కర్మలు చేయకుండా ఉండకూడదు. పొగ అగ్ని చేత ఎలా ఉండునో కర్మలు అన్ని దోషంతో ఉండును.

49. ఆశలు, విషయాలపైన ఆసక్తి లేనివాడు, కర్మఫలాలను త్యాగించి, పరబ్రహ్మను పొందుతున్నాడు.

50. అర్జున పరబ్రహ్మను పొందు విధానమును అట్టి జ్ఞానమును నీకు చెప్పుచున్నాను ఆలకించుము.

51-52 శుద్ధమైన బుద్ధితో, ధైర్యముతో, ఇంద్రియ నిగ్రహంతో ఇష్ట, అయిష్టాలకు సమాన బుద్ధితో ఉండును. అలాంటి వ్యక్తి పరబ్రహ్మను పొందుతున్నాడు.

53. కామం, కోపాన్ని వదిలి శాంతంగా ఇతరులను శాంతంగా ఉంటూ మానవుడు పరమాత్మను చేరుతున్నాడు.

54. వారు సుఖ దుఃఖానికి అతీతంగా ఉన్న పరమానందాన్ని పొందుతూ, అన్ని ప్రాణుల యందు సమాన భావము కలిగి నా పరమ భక్తుడు అవుతున్నాడు.

55. ఈ భక్తి ద్వారా స్వరూపాన్ని తెలుసుకునుచున్నారు. వారు నాలో లీనము అవుతున్నారు.

56. సమస్త కర్మలను నా యందు వదిలి కర్మఫలాన్ని ఆశింపక, నా కృప వలనవారు మోక్షమును పొందుతున్నారు.

57. సర్వకాలం నందు సమస్త కర్మలను నాకు అర్పించి నన్ను కాపాడే వాడు ఇతడే. అని తలిచి వారి మనస్సుని నాపై పెడుతున్నారు.

58. నా దయ వలన సమస్త కష్టాలు నుండి బయట పడగలవు. ఒకవేళ నీవు గమనించకపోతే నిన్ను ఎవరూ కాపాడలేరు.

59. నీవు యుద్ధం చేయకుంటే నీ స్వభావము చేత నీవు చెడు దారి పడుతున్నావు.

60. నీ అజ్ఞానము ప్రకృతి వలన నీవు చెయ్యాల్సిన యుద్ధం పని కూడా నీవు చెయ్యలేక ఉన్నావు.

61. నేను అన్ని ప్రాణుల హృదయాలలో ఉన్నాను. ఉన్నాను. నా చేత నేను కప్పబడి

62 అతనిని శరణు కోరు, అతని కృప చేత పరమ శాంతిని పొంది నీవు నీలా మారతావు అతని వలన.

63. ఈ అతి రహస్యమైన జ్ఞానాన్ని నీకు తెలియచేశాను. నీవు ఇప్పుడు జ్ఞానాన్ని గ్రహించి నీకు తోచినట్లు ఆచరించు.

64. సమస్త గొప్ప విషయాలను నీకు తెలియచేశాను. నీవు నాకు అత్యంతము ప్రీతి పాత్రుడివి కనుక మరొక్కసారి తెలియచేస్తున్నాను. ఆలకించుము.

65. నీవు నాయందు మనస్సును లగ్నం చేయి, మానసికంగా, శారీరకంగా, ఆర్థికంగా, సామాజికంగా, బాధపడుతున్నవారిని సేవించు, ప్రతి కర్మ నాకు అర్పించు, ఇలా చేయడం వలన నన్ను పొందగలవు. ఇది ప్రతిజ్ఞ చేసి చెపుతున్నాను..

66. **सर्वधर्मान्परित्यज्य मामेकं शरणं व्रज ।**
**अहं त्वा सर्वपापेभ्यो मोक्षयिष्यामि मा शुचः॥ 18.66**
**సర్వధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణం వ్రజ ।**
**అహం త్వాం సర్వపాపేభ్యో మోక్షయిష్యామి మా శుచః ॥ 18.66**
నన్ను శరణు అడుగుము. అన్ని పాపముల నుండి విముక్తిడిని చేసెదను, నీవు బాధపడకు.

67. ఇట్టి జ్ఞానమును నా భక్తుడు కానివారికి నన్ను ద్వేషించువారికి ఈ రహస్యమును చెప్పవద్దు.

68. నా పైన పరమభక్తి కలిగి పరమ రహస్యము అయిన ఈ విషయాన్ని నా భక్తులకు చెప్పుచున్నారో వారు నన్నే పొందగలరు. ఇందులో సందేహం లేదు.

69. మనుషులలో అతని కంటే భక్తుడు ఇంకెవరు లేరు. అతని వలె ప్రియమైన వాడు ఈ భూమి పైన ఎవరు లేరు.

70-71 ఎవరు ధ్యాన, జ్ఞాన, భక్తి రూపము ఆయన గీతను పూజించుచూ, విని, పఠించువాడు పాపవిముక్తుడై పుణ్యలోకాలను పొందుతున్నాడు.

72. అర్జునా, ఈ గీతాశాస్త్రాన్ని ఏకాగ్రంగా ఆలకించావా? నీ సందేహం తొలగినదా?

**అర్జునుడు :**

73. కృష్ణా, నీ కృప చేత నా సందేహాలు తీరినవి, జ్ఞానము పొందాను, నీ ఆజ్ఞను ఆచరిస్తాను.

**సంజయుడు :**

74. ఈ విధముగా కృష్ణుని అర్జునుని మధ్య జరిగిన సంభాషణ తనువును జలదరిస్తోంది.
75. వేదవ్యాసుని కృప ద్వారా పరమ రహస్యమైన ఈ కృష్ణ, అర్జునుల సంభాషణను ప్రత్యక్షముగా వినగలిగాను.
76. కృష్ణ భగవానునికి అర్జునికి జరిగిన సంభాషణ అతి పవిత్రమైనది, పదే పదే స్మరించి ఆనందాన్ని పొందుతున్నాను.
77. అత్యంత పరమ ఆప్యాయత, అపూర్వము అయిన శ్రీకృష్ణుడి రూపాన్ని పదే పదే స్మరించుచు, పదే పదే సంతోషము కలుగుతున్నది.
78. ఎక్కడ శ్రీ కృష్ణ భగవానుడు, ధనుర్ధారి అయిన అర్జునుడు ఉండునో అక్కడ విజయం, సంపదలు, నీతి ఉండును.

***శ్రీ కృష్ణ గోవింద హరే మురారి***
***హే నాథ నారాయణ వాసుదేవ***